RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 09 నవంబర్ 2025 ఆదివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:135ం

## దేశంలో బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

వార్తా 2 లో





## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు-ఆకట్టుకున్న సైకత శిల్పం

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు ,విజయారెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి ఆద్వర్యంలో పీవీ మార్గ్ లోని ఎన్టీయార్ గార్డెన్ వద్ద జరిపిన సంబరాల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు.

ప్రముఖ సైకత శిల్పి వరప్రసాద్.. హుస్సేన్ సాగర్ తీరాన రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ ను మంత్రి జూపల్లి అభినందించారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆ రెండ్రోజులు 144 సెక్షన్.!!



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆంక్షలు విధిస్తూ పోలీసు శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజా శాంతి, భద్రత కోసం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో సెక్షన్ 144 అమల్లో ఉంచుతూ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ తెలిపారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకేచోట గుమికూడడం నిషేధం.ఈ నిషేధం 200 మీటర్ల పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్లకు వర్తిస్తుంది. పోలింగ్ జరిగే తేదీ నవంబర్ 11న ఉదయం 6 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సజ్జనార్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెల్లడించే నవంబర్ 14న..ఉదయం 6 గంటల నుంచి, నవంబర్ 15న ఉదయం 6 గంటల వరకూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ శాఖ వెల్లడించింది.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజా శాంతి, శాంతి మరియు ప్రశాంతతను కాపాడే ఉద్దేశంతో. నగర పోలీస్ చట్టం, 1348 (నం.ఎచ్) సెక్షన్ 67 (సి) కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని ఈ ఆదేశాలను ఇచ్చినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పేర్కొన్నారు. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సందర్భంగా.. పబ్లిక్ రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో టపాసులు పేల్చడం, టపాసులు విసరడం నిషేధం అని ఈ నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా ప్రాసిక్యూషన్‌కు గురవుతారని పోలీసులు హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.. మంత్రి పొన్నం ప్రభాకర్



జూబ్లీహిల్స్ ప్రజలు ఈ ఉప ఎన్నికను
జూబ్లీహిల్స్ అభివృద్ధి కొరకు
ఉపయోగించుకోవాలి

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది..

జూబ్లీహిల్స్ అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది..

జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం..

గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో అభివృద్ధి కి పట్టం కట్టి కాంగ్రెస్ ను గెలిపించారు

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానికుడు, యువకుడు, విద్యావంతుడు నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి..

నవంబర్ 11 వ తేదీన జరిగే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ కోసం ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించుకోవడానికి సెలవు దినం ప్రకటించింది

ప్రతి ఓటరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న

## డిసెంబర్ 1 నుంచి శీతకాల సమావేశాలు



న్యూఢిల్లీ, నవంబర్ 8 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడివేడిగా ప్రారంభం కాబోతున్నాయి. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అన్ని అంశాలపై చర్చించేందుకు కేంద్రం సిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అమెరికా సుంకాలతో పాటు ఇతర అంశాలపై సమావేశాల్లో కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1న ప్రారంభమై డిసెంబర్ 19 వరకు జరుగుతాయి. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. 2025 డిసెంబర్ 1 నుండి 19 వరకు శీతాకాల సమావేశాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని మంత్రి ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. పార్లమెంటరీ పని అవసరాల ఆధారంగా సమావేశాల వ్యవధి నిర్ణయించినట్లు, అవసరమైతే మార్పుకు లోబడి ఉంటుందని ఆయన వివరించారు.

## రేవంత్ కు మోడీ బర్త్‌డే విషెస్



హైదరాబాద్, నవంబర్ 8 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తన పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ప్రధాని తన సందేశంలో ఆకాంక్షించారు.ప్రధానితో పాటు ఇంకా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా సీఎం రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ కూడా రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ విషెస్ తెలిపారు.కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అమ్మవారి దయ, దీవెనలు రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉండాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ఇలా రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు సీఎంకు శుభాకాంక్షలు చెప్పడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి

## రేవంత్ కు చంద్రబాబు, స్టాలిన్, సోనియా, రాహుల్, చిరంజీవి, డీకే శుభాకాంక్షలు

హైదరాబాద్, నవంబర్ 8 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి కాంగ్రెస్ అగ్రనేతల వరకు పలువురు జాతీయ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందనల సందడి నెలకొంది.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ స్వయంగా రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఆయనకు విషెస్ తెలిపారు.తెలుగు రాష్ట్రాల నుంచి కూడా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమిళనాడు సీఎం స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల, మెగాస్టార్ చిరంజీవి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు సీఎం రేవంత్‌కు విషెస్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు.

## పతాకస్థాయికి చేరిన ప్రచారం

వార్తా 2 లో

ప్రజాబలం

09 నవంబర్ 2025 ఆదివారం

# ఏఐ.. వరమా శాపమా

ప్రస్తుతం ప్రపంచాన్ని శాసించే దిశగా పయనిస్తున్న అత్యాధునిక సాంకేతికత కృత్రిమ మేధ (ఎఐ) యుగంలో జీవిస్తున్నాం. ఈ మధ్యకాలంలో విడుదలవుతున్న దాదాపు ప్రతి సాధనం (సాఫ్ట్‌వేర్) ఏఐ వెర్షన్‌ను అందిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఒక సర్వే ప్రకారం, ప్రతి ఇద్దరు భారతీయుల్లో ఒకరు ఏదో ఒక రూపంలో ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నారట! ఒక్క ఏఐ అనే కాదు ఏ సాంకేతికత అయినాసరే దాన్ని'మానవాళికి వరం' అంటూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు! అయితే, ప్రతివ్యక్తికీ మోసగించే ప్రవృత్తి కూడా ఒకటి ఉంటుందని మరోపక్క శాస్త్రాలు హెచ్చరిస్తున్నాయి! ఇలాంటి పరిస్థితుల్లో, మనం ఏఐని సంపూర్ణంగా విశ్వసించగలమా?భగవద్గీత ప్రకారం, ప్రతీ ఆవిష్కరణ భగవంతుడు ప్రేరేపించిన బుద్ధితో ప్రకృతిలో సూక్ష్మ నియమాలను కనుగొనడం ద్వారా లభిస్తుంది. ప్రతి సాంకేతిక ఆవిష్కరణ ఒక కత్తితో పోల్చదగినది. ఒక వైద్యుడు కత్తిని ఉపయోగించి ఆపరేషన్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడగలడు. ఒక దుర్మార్గుడు అదే కత్తిని మరోవ్యక్తి ప్రాణాలను తీసేందుకూ ఉపయోగించగలడు. కాబట్టి, ఇక్కడ ప్రశ్న కత్తి మంచిదా, చెడ్డదా అని కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే అసలు విషయం. అదే విధంగా, ఏఐ సాంకేతికత స్వతహాగా మంచిదికానీ చెడ్డదికానీ కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే ముఖ్యం. ప్రపంచంపై ఆధిపత్యం చెలాయించేందుకా, లేదా ధనికులుగా మారేందుకా! భగవత్ సంబంధితమైన సాంస్కృతిక విలువలను ప్రోత్సహించి సమాజంలో మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించేందుకా?కృత్రిమ మేధస్సు (ఎఐ), అణుశక్తి, ఇతర శక్తిమంతమైన సాంకేతికత ఏదైనా సరే, దానిని కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే కలిగే దుష్పరిణామాలను గురించి హరేకృష్ణ ఉద్యమ సంస్థాపక ఆచార్యులైన శ్రీల ప్రభుపాదుల వారు తమ భగవద్గీత భాష్యంలో స్పష్టంగా హెచ్చరించారు. భౌతిక ప్రపంచంలో సాధ్యమైనంత వరకు సుఖం అనుభవించాలని ప్రయత్నిస్తూ, ఇంద్రియ సుఖాల కోసం ఏదో ఒక కొత్త దాన్ని కనిపెట్టడంలోనే వాళ్లు ఎల్లప్పుడూ నిమగ్నులై ఉంటారు. అలాంటి భౌతిక పరిశోధన ఫలితాలు మానవ నాగరికత పురోభివృద్ధిగా పరిగణించినప్పటికీ, ప్రజలు రోజురోజుకూ హింసాప్రాయులుగా, క్రూరులుగా తయారవుతున్నారు. జంతువుల పట్ల, సాటి మనుషుల పట్ల హింసా ప్రవృత్తిని పెంచుకుంటున్నారు. తోటి జీవులతో ఎలా మెలగాలో వారికి తెలియడం లేదు. తమ పరిశోధనల ద్వారా అందరికీ వినాశనాన్ని చేకూర్చే వస్తువులను కనిపెట్టే వాళ్లు ప్రపంచానికి శత్రువులుగా పరిగణన పొందుతారు.మనిషి పుట్టింది మొదలు గిట్టే వరకు సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తూనే ఉంటుంది. మనిషి తన మేధస్సుకు, మనుగడకు ఎదురయ్యే ప్రతి సమస్యలను, సవాళ్ళను అధిగమించి ఎప్పటికప్పుడు వాటిని అవకాశాలుగా మార్చుకుంటూనే వస్తున్నాడు. తాజాగా కృత్రిమ మేధస్సు (ఏఐ) మానవునికి సవాల్‌గా మారుతుందా అన్నది ఆలోచించాల్సిన అంశం.తన శారీరక శ్రమను తగ్గించుకోవడానికి అనేక రంగాల్లో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలు కనుగొన్నాడు. ఇప్పుడు ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ కూడా మానవ సృష్టే అన్న విషయం మరువొద్దు. తన సౌలభ్యం కోసం సృష్టించిన ఏఐ ఇవాళ సొంతంగా ఆలోచిస్తూ నిర్ణయాలు తీసుకోవడమే కాదు అత్యంత వేగంగా, దోషరహితంగా పనిచేస్తుంది. మరి ఏఐ వరమా? శాపమా అన్న విషయాన్ని గమనిస్తే.. ఏఐ వచ్చి న తర్వాత సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగుల లేఆఫ్స్ పెరిగిపోతున్న వార్తలు తరచూ చూస్తూనే ఉన్నాం. నిజానికి ఏఐ రావడం వల్లనే ఉద్యోగాలు ఉడిపోతున్నాయనేది కేవలం అపోహ మా త్రమే.ఎందుకంటే ఏఐను సృష్టించింది మానవుడే. దానిని నియంత్రించే శక్తి కానీ, మెరుగుపరిచే సాంకేతికత కానీ మానవుడికే ఉంటుంది తప్ప ఏఐ తనంతట తానుగా అప్‌గ్రేడ్ చేసుకోలేదు. ఏఐ అప్‌గ్రేడ్ కోసం మళ్లీ మానవుడి తెలివితేటలే అవసరం అన్న విషయాన్ని గ్రహించండి. ఏఐ ఎప్పుడూ మనిషికి సేవకుడే కానీ పోటీదారుడు ఎంతమాత్రం కాదు. ఏఐను దాటడానికి పరిష్కార మార్గాలు కూడా మన చేతుల్లోనే ఉన్నాయి.నైపుణ్యాలు పెంచుకోవడం, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులతో ఏఐపై పట్టు పెంచుకోవడం చేయాలి. ఏఐ మనిషిలా ఆలోచిస్తుంది, కానీ మనిషిని మంచి సృజనాత్మకతను చేయలేదు. కళ, సాహిత్యం, సంగీతం, డిజైన్ రంగాలు ఎప్పటికీ సురక్షితమే. మానవుని భా వాలు, ఊహలు ఏఐకి ఎప్పటికీ రావు. మారుతున్న సాంకేతిక యుగంలో ఏఐ తదనంతరం కూడా కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తూనే ఉంటుంది. వాటిని సృష్టించేది కూడా మానవుడే అనేది సత్యం. ఏఐ నిర్వహణ, ఏఐ ఎథిక్స్, ఏఐ భద్రత, గ్రీన్ టెక్నాలజీ, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ రంగాలు భవిష్యత్తులో మరింత విస్తరించనున్నాయి.నిరుద్యోగాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి. ప్రతీ మార్పు కొత్త అవకాశం కోసమే అన్నది గుర్తుంచుకోవాలి. కొన్ని దశాబ్దాల కిందట అనేక నూతన యంత్రాలు, కంప్యూటర్ పరికరాలు వచ్చినప్పుడు కూడా కార్మికులు, ఉద్యోగులు ఇదే విధంగా భయపడ్డారు. కానీ ఎన్ని యంత్రాలు, పరికరాలు తయారైనా వాటిని ఆపరేట్ చేయాల్సింది మనుషులే. ఎందుకంటే వాటంతట అవి ఆపరేట్ చేసుకోగలిగే శక్తి ఉన్నా ఎంత మోతాదులో కావాలన్నది నిర్ణయించాల్సింది మనమే అన్న విషయం తెలుసుకోవాలి. మానవుని కోరికలు, అభిరుచులు అనంతం.వాటిని తీర్చుకోవడానికి మానవుడు ఎప్పటికప్పుడూ తన సృజనాత్మకతకు పదును పెడుతూనే ఉన్నాడు. ఇప్పు డు వచ్చిన ఏఐ విషయంలోనూ అదే జరుగుతుంది. ఏఐ పట్ల భయం, నిరుత్సాహం, నిస్తేజం అనవసరం. మానవుని ఆలోచనలు, అభిరుచులకు తగ్గట్లుగా మారే ఆలోచనా విధానం ఏఐలో లేవు. ఏఐ మానవ చరిత్రను మారుస్తుంది. కానీ మానవుడు దాని సృష్టికర్త అని మరువద్దు. ఏఐని ఉపయోగించి సమాజాన్ని మెరుగుపరచాలి. అలాగే ఏఐ యుగం ఎప్పటికీ మానవుని విజయమే.

# పతాకస్థాయికి చేరిన ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 8 జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఆదివారంతో ముగియనుంది. దీంతో మూడు జాతీయ పార్టీలు ప్రతి ఒక్క ఓటర్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వారి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి ప్రతిపక్షాల విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కచ్చితంగా ప్రతి ఎన్నిక కూడా తమకు పరీక్షేనని చెప్పుకొచ్చారు. గెలిస్తే అందుకు సహకరించిన అంశాలు, ఓడిపోతే అందుకు కారణాలను విశ్లేషించుకుంటామని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు చేసే ప్రతి సవాల్‌ను స్వీకరించే తీరిక తమకు లేదని వివరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తాము గెలుస్తున్నామని బీజేపీకి కనీసం డిపాజిట్ కూడా రాదని కుండబద్దలు కొట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రతిపక్షాలు మాత్రం రేవంత్ రెడ్డి హ్యాండ్సప్ అనేశారని విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మృతితో వచ్చిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక హీట్ పీక్స్‌కు చేరింది. రెండు రోజుల్లో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు పార్టీలు బస్తీ బాటపట్టాయి. ఇన్ని రోజులు గ్రౌండ్‌లో దిగి ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే వాటిని అడ్డుకోవడానికి కిషన్ రెడ్డి, కేటీఆర్ కష్టపడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా హైదరాబాద్ విషయంలో వారిద్దరు బ్యాడ్ బ్రదర్స్ అంటూ ధ్వజమెత్తారు. వారిద్దరు మూలంగా చాలా కార్యక్రమాలు ఆగిపోయాయని, చివరకు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసు, ఈ ఫార్ములా కేసు ముందుకు సాగడం లేదని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయని నిత్యం తమ పనులకు కాలు అడ్డం పెట్టడమేవాళ్ల పని అన్నారు.

**కేసీఆర్‌కు కిషన్ రెడ్డి గురుదక్షణ : రేవంత్**

గతంలో కాంగ్రెస్ చేసిన పనులు?, రెండేళ్లుగా తాము చేసిన పనులు, పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన పనులను బేరీజు వేసుకొని ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులను కేసీఆర్ మొదలు పెట్టారే తప్ప హైదరాబాద్‌కు కొత్తగా చేసిందేమీ లేదని అన్నారు. మెట్రో నిర్మాణ విషయంలో ఎల్అండ్ టీ వద్ద కమిషన్లు కొట్టేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దాన్ని పూర్తిగా నష్టాల్లోకి తీసుకెళ్లారని అన్నారు. ఇప్పుడు దాన్ని విస్తరించడానికి కేంద్రం మోకాలు అడ్డుతోందని విమర్శించారు. వారి ఊహించని విధంగా ప్రభుత్వమే మెట్రోను కొనుగోలు చేసే సరికి వారికి ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తమ కమిషన్లు వచ్చే పనులు మాత్రం చేశారని వాటిపై విచారణకు ఆదేశిస్తే కేంద్రంలో కిషన్ రెడ్డి చక్రం తిప్పుతూ కేసులకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. తన విజయానికి కారణమైన కేసీఆర్‌కు కిషన్ రెడ్డి గురుదక్షణ చెల్లించుకుంటున్నారని ఫైర్ అయ్యారు. అందుకే బీఆర్ఎస్ విజయానికి కష్టపడుతున్నారని ఆరోపించారు.

**ప్రతి ఎన్నిక పరీక్షే: రేవంత్ రెడ్డి**

రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నిక కూడా తమ పాలనకు పరీక్షగా రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. విజయం సాధిస్తే మరింత ఉత్సాహంతో ప్రజలకు ఎలా మంచి చేయాలని ఆలోచిస్తామని అన్నారు. ఓడిపోతే కచ్చితంగా జరిగిన తప్పులను సరి చేసుకొని ముందుకెళ్తామని అన్నారు. ఓడినా గెలిచినా ప్రభుత్వానికి వచ్చిన ప్రమాదం లేదని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న సవాళ్లకు స్పందించి సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ వందకు వంద శాతం విజయం సాధిస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. ఓడిపోతే ఏం చేస్తారో ప్రతిపక్షాలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి కనీసం డిపాజిట్ కూడా రాలేదని చెప్పుకొచ్చారు.

కిషన్ రెడ్డి లోపాయికారి ఒప్పందం తెలిసి కూడా బండి సంజయ్ లాంటి వాళ్లు కష్టపడుతున్నారని వారిని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికను రెఫరెండంగా తీసుకునేందుకు వెనుకాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ్యాండ్సప్ చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించిన ఆయన రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. తమ రెండేళ్ల పాలన చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని సవాల్ చేశారు. అంతే కాని గతాన్ని గుర్తు చేసి అటెన్షన్ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు.

**రెండేళ్లలో చేసిందే?ంటీ**

రెండేళ్లలో చేసింది ఏం లేదు కాబట్టే రేవంత్ రెడ్డి ప్రజలను బెదిరించి ఓట్లు అడుగుతున్నారని అన్నారు.

తనకు సంబంధం లేదని కాంగ్రెస్ పాలన గురించి ప్రస్తావిస్తున్నారంటే వారి ఓటమి ఖాయమైందని గ్రహించారని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో అన్ని వర్గాలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇలా మోసం చేసిన వ్యక్తికి ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు. గెలిస్తే అభివృద్ధి చేస్తామని గతంలో కంటోన్మెంట్‌లో చెప్పి విజయం సాధించారని ఇప్పుడు అక్కడ ఏం చేశారో వివరించాలని డిమాండ్ చేశారు. ఎవరి హయాంలో హైదరాబాద్‌కు రోడ్లు, ఫ్లైఓవర్‌లు, ఓవర్ బ్రిడ్జ్‌లు సహా వివిధ అంతర్జాతీయ సంస్థలు వచ్చాయో ప్రజలకు బాగా తెలుసని తెలిపారు. హైడ్రా గురించి గొప్పగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి దాని కారణంగానే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దల జోలికి వెళ్లని హైడ్రా కేవలం పేదల ఇళ్లను మాత్రమే కూలుస్తోందని వారిని రోడ్డు పడేస్తోందని మండిపడ్డారు.

# దేశంలో బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** దేశంలో జరుగుతున్న వోట్ చోరీ పై రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారు

ఓట్ చోరి పై కాంగ్రెస్ చేపట్టిన సంతకాల సేకరణకు 5 కోట్ల మందికిపైగా మద్దతు తెలిపారు

లోక్ సభ ఎన్నికలతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అవకతవకలను కాంగ్రెస్ ఆధారాలతో సహా నిరూపిస్తోంది

కర్ణాటకలోని మహదేవ్ పురం నియోజకరవర్గంలో ఓటర్ల జాబితాలో తప్పులను, బీజేపీ మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా నిరూపించినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన కుట్రలను కూడా రాహుల్ గాంధీ పలు రుజువులతో సహా నిరూపించారు.

హరియానాలో 25 లక్షలకుపైగా ఉన్న నకిలీ ఓటర్లున్నారు.

హర్యానాలో 5 లక్షలకుపైగా ఉన్న డూప్లికేట్ ఓటర్లు, 93 ఓటర్ల తప్పుడు చిరునామాలు, లక్ష మందికిపైగా ఓటర్ల ఫోటోలు వివరాలు తప్పులుండడం వివరాలను రాహుల్ గాంధీ నిరూపించారు.

అక్కడ ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలున్నాయి. ఒకే మహిళ ఫోటోతో 100 ఓటరు కార్డులున్నాయి.

తమకు సంబంధించని ఓట్లను బీహార్ లో సర్ పేరుతో బీజేపీ తో తొలగించింది

ఓట్ చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీ చెప్పు చేతుల్లో ఉంది

ఎలక్షన్ కమిషన్ ఏక పక్షంగా వ్యవహరించడం ప్రజలను జాగృత పరిచేందుకు రాహుల్ గాంధీ బీహార్ 'ఓట్ అధికార్ ర్యాలీ' చేపట్టడంతో బీజేపీలో వణుకు మొదల్కొంది.

బీజేపీ ఇప్పుడు బీహార్‌లో హరియానా ఫార్ములాతో గెలవాలని చూస్తోంది

జూబ్లీ హిల్స్ లో పక్క జిల్లాల ఓటర్లు నమోదు చేసుకొని గతంలో బీజేపీ సహకారంతో బిఆర్ఎస్ గెలుస్తూ వచ్చింది

హర్యానాలో కాంగ్రెస్‌కు దక్కాల్సిన ఘన విజయాన్ని బీజేపీ అడ్డుకున్న తీరును, అందుకు ఎన్నికల సంఘం అందించిన సహకారాన్ని రాహుల్ గాంధీ ఆధారలతో సహా నిరూపించడంతో దేశం విస్తుపోయింది.

హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక లో ఓట్ చోరీ పై ప్రజలు అర్థం చేసుకోవాలి

యూపీ వంటి ఇతర రాష్ట్రాల వారికి కూడా హరియానాలో ఓట్లు ఉన్నాయి.

ఇందిర గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు

ఓటు హక్కు కాలరాసే హక్కు ఎవరికి లేదు

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తూ బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న ఓటు చోరీలపై రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని తెలిపారు. లోక్‌సభతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ ఆధారాలతో సహా నిరూపిస్తోందని ఆయన అన్నారు.

కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని తెలిపారు.

హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారణ చేశారని చెప్పారు.

బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. ఎన్నికల సంఘం ప్రస్తుతం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానా ఫార్ములాను అనుసరించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో గతంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు."ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కు కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్,హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్,తదితరులు


# రియాజ్ ది లాకప్ డెత్

నిజామాబాద్, నవంబర్ 8 తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు.రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

## ప్రాజెక్టును సందర్శించిన పోలవరం ప్రాజెక్టు ఆధారిటీ

పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ బృందం శనివారం పోలవరం ప్రాజెక్టు ను సందర్శించింది. అథారిటీ సి ఈ ఓ అతుల్ జైన్ నేతృత్వంలో బృందం పర్యటించింది. గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను పరిశీలించింది. జలవనరుల శాఖ అధికారులు, ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులు పనుల వివరాలు బృందానికి వివరించారు. జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం మ్ ఈ ఐ ఏల్ ప్రతినిధులతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది.

# వైసీపీ గూటికే విజయిసాయి...



నెల్లూరు, నవంబర్ 8, విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకున్నారా? జగన్మోహన్ రెడ్డికి దగ్గర అవుతున్నారా? లిక్కర్ స్కామ్ కేసులో సాక్షులుగా ఉన్న ఆయన అల్లుడు పిటిషన్ వేయడం ఏంటి? వాంగ్మూలం వెనక్కి తీసుకోవాలని కోరడం ఏంటి? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. విజయసాయిరెడ్డి వ్యవహారంలో రెండు పరిణామాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. విశాఖ బీచ్ ను విధ్వంసం చేశారని ఆయన కుమార్తె కంపెనీ పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జీవీఎంసీ కి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో లిక్కర్ స్కాం కేసులో సాక్షులుగా ఉన్న రోహిత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇచ్చిన వాంగ్మూలాలను వెనక్కి తీసుకోవాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.కొన్ని నెలల కిందట విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆయన వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. కానీ అనూహ్యంగా లిక్కర్ స్కాం కేసులు అనధికారిక అప్రూవర్ గా మారారు. ఆయన ఇచ్చిన సమాచారంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసుల నమోదు, అరెస్టులు జరిగాయని అంతా భావించారు. కానీ ఇటీవల విజయసాయిరెడ్డి ఫుల్ సైలెంట్ అయ్యారు. కనీసం ఎక్కడ ఉన్నారో కూడా తెలియడం లేదు. గతంలో విజయసాయి రెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు శరత్ చంద్రారెడ్డి లిక్కర్ స్కామ్ దర్యాప్తు చేస్తున్న సిట్ కు వాంగ్మూలం ఇచ్చారు. తమ కంపెనీల ద్వారా లిక్కర్ స్కాం నగదును చలామణి చేశారని.. అందులో రూపాయి కూడా తాము సంపాదించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ వాంగ్మూలాన్ని వెనక్కి ఇప్పించాలని కోర్టులో వారు పిటిషన్ దాఖలు చేయడం మాత్రం సంచలనంగా మారింది. దీని వెనుక విజయసాయిరెడ్డి ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.కచ్చితంగా కేసులకు భయపడి విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారని సాక్షాత్ జగన్మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీ శ్రేణులు సైతం ఇదే విషయాన్ని చెప్పుకుంటూ వస్తున్నాయి. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి అసలు సూత్రధారుడు అన్న విజయసాయిరెడ్డి.. అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందానికి అన్ని వివరాలు సమర్పిస్తానని చెప్పుకొచ్చారు. మొత్తం విజయసాయిరెడ్డి ఇచ్చిన వివరాలతోనే ఇప్పటి వరకు అరెస్టులు జరుగుతున్నాయని అంతా భావించారు. అయితే ఇప్పుడు ఆయన అల్లుళ్లు ఇద్దరు పిటిషన్లు దాఖలు చేయడంతో.. విజయసాయిరెడ్డి అడ్డం తిరిగారు అన్న టాక్ వినిపిస్తోందివిజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరతారని ప్రచారం సాగింది. ఆయనకు ఇప్పుడు ఆప్షన్ లేదు. జగన్మోహన్ రెడ్డికి గత్యంతరం లేదు. జగన్ పక్కన విజయసాయిరెడ్డి ఉండడంతో చాలా రకాల పనులు ఇట్టే జరిగిపోయేవి. ఢిల్లీ స్థాయిలో చాలా పనులను చక్కదిద్దే వారు విజయసాయిరెడ్డి. కానీ జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పేరు మోసిన బిగ్ హాండ్స్ కలిసి రావడం లేదు. ఇటువంటి తరుణంలో విజయసాయిరెడ్డి తో రాజీ చేసుకుంటే మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏ కేసులకు భయపడి వైసీపీ నుంచి బయటకు వచ్చారో.. అది నెరవేరడం లేదు. అందుకే విజయసాయిరెడ్డి నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# అభివృద్ధిపైనే ఆశలు

విజయవాడ, నవంబర్ 8, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిపైనే ఫోకస్ పెట్టారు. విడిపోయి నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని ఏడు పదులు దాటిన వయసులోనూ చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ కాదనలేరు. పెట్టుబడుల కోసం ఒక ముఖ్యమంత్రి కాలికి బలపం కట్టుకుని విదేశాల చుట్టూ తిరగడం ఒక్క చంద్రబాబు విషయంలోనే చూస్తున్నాం. ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి తనకంటూ రాజకీయాల్లో ఒక మార్క్ ను క్రియేట్ చేసుకోవాలని పడుతున్న తపన స్పష్టంగా కనపడుతుంది. అందుకే వయసును, అలసటను లెక్క చేయకుండా ఆయన పనిచేస్తున్నారు. అయితే కార్యకర్తలు మాత్రం చంద్రబాబు పనితీరుపై కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో జరిగిన పొరపాట్లను కూడా గుర్తించడం లేదని కార్యకర్తలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కేవలం అభివృద్ధి సంక్షేమం తమను మరొకసారి అధికారంలోకి తెస్తుందన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. కానీ టీడీపీ కార్యకర్తలు మాత్రం అందుకు విరుద్ధంగా సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పోస్టు చేస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది.

1999లో రెండోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సైబరాబాద్ ను అభివృద్ధిని చేసినప్పటికీ 2004 ఎన్నికల్లో దాని చుట్టు పక్కల పరిధిలో ఉన్న యాభై శాసనసభ నియోజకవర్గాల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం మినహా మరే చోట టీడీపీ గెలవలేకపోవడాన్ని ఈ సందర్భంగా కార్యకర్తలు గుర్తు చేస్తున్నా 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి అమరావతితో పాటు అనంతపురంలో కియా పరిశ్రమను తెచ్చారని, కానీ అమరావతి చుట్టు పక్కలతో పాటు, అనంతపురంలో కియా పరిశ్రమను ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ పార్టీ పూర్తిగా 2019 ఎన్నికల్లో చతికలపడటానానికి గల కారణాలను కూడా గుర్తుంచుకోవాలని మరికొందరు కోరుతున్నారు. గతంలో కంటే ఈసారి కాస్త భిన్నంగా చంద్రబాబు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా సమపాళ్లలో తీసుకెళుతున్నా వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు టీడీపీకి అనుకూలంగా ఉంటాయన్న గ్యారంటీ ఉందా? అని కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చంద్రబాబు వాస్తవంలోకి వచ్చి కార్యకర్తల సంక్షేమాన్ని కూడా పట్టించుకోవాలని కోరుతున్నారు.

# నిమ్మకాయలకు మళ్లీ ఆశలు

రాజమండ్రి, నవంబర్ 8 టీడీపీలో సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప తిరిగి యాక్టివ్ అయ్యే అవకాశాలు కనిపిస్తుంది. ఆయనకు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం లభిస్తుందన్న అంచనాల్లో నిమ్మకాయల అనుచరులున్నారు. దశాబ్దకాలం నుంచి టీడీపీనే నమ్ముకుని ఉన్న నిమ్మకాయల చినరాజప్ప 2014 ఎన్నికల్లో పెద్దాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో చేరారు. అప్పట్లో హోంమంత్రి బాధ్యతను చేపట్టారు. అంతేకాదు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా లభించింది. చంద్రబాబుకు, లోకేశ్ కు అత్యంత సన్నిహితుడైన, నమ్మకమైన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. పెద్దాపురం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన ఆయనకు ఈసారి మంత్రిపదవి దక్కలేదు కేవలం సామాజిక వర్గాల సమతూకంలో భాగంగానే నిమ్మకాయల చినరాజప్పకు మంత్రిపదవి దక్కలేదు. అయితే వచ్చే ఏడాదిలో మంత్రి వర్గ విస్తరణ జరగనుందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈసారి ఖచ్చితంగా నిమ్మకాయల చినరాజప్పకు మంత్రి పదవి దక్కుతుందన్న ఆశలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న కాపు సామాజికవర్గం మంత్రుల్లో నుంచి తప్పించిన వారి స్థానంలో రాజప్పకు అవకాశం దక్కుతుందని అంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా కావడం ఒకింత మంత్రిపదవికి ఇబ్బందికరంగా మారుతుందంటున్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. జనసేనకు చెందిన ఇద్దరు మంత్రులు ఉండటంతో మరో కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి ఎలా అప్పగిస్తారన్న ప్రశ్న కూడా కలుగుతుంది. కానీ పెద్దాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నిమ్మకాయల చినరాజప్ప మాత్రం ఆశలు వదులుకోకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తూర్పు గోదావరి జిల్లాలో తానే పార్టీలో సీనియర్ కావడంతో పాటు పార్టీని నమ్ముకుని ఉండటం కూడా తనకు కలసి వస్తుందని నమ్ముతున్నారు. కానీ సామాజికవర్గం కోణంలో చూస్తే మాత్రం కూటమి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు చాలా తక్కువేనని అంటున్నారు. ఈ టర్మ్ లో మంత్రి పదవి రాకపోతే వచ్చే ఎన్నికలకు తాను శాసనసభకు పోటీ చేయకుండా పార్టీ నామినేటెడ్ పదవి అంటే రాజ్యసభకు వెళ్లాలన్న యోచనలో కూడానిమ్మకాయల చినరాజప్ప ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద ఒక ప్రయత్నం చేస్తే పోయేదేముంది అన్న రీతిలో ఆయన తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నారట.

# జంతువుల కొవ్వుతో నెయ్యి...

కాకినాడ, నవంబర్ 8, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో కల్తీ నెయ్యి దందా కలకలం రేపుతోంది. పిఠాపురం కేంద్రంగా జంతువుల కొవ్వుతో నెయ్యి తయారు చేస్తున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేసి కొవ్వును గుర్తించారు. అనంతరం నమూనాలు.. ఆహార నియంత్రణ విభాగానికి పంపించారు. అయితే జంతు కొవ్వు కలిసిన ఈ కల్తీ నెయ్యి వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.నెయ్యిని చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వేడి వేడి అన్నంలో పచ్చడి కలుపుకుని.. కాస్తా నెయ్యి వేసి తింటే అద్భుతమే! వంటల్లో మంచి ఫ్లేవర్, టేస్ట్ రావడానికి కూడా నెయ్యి విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ప్రజల అవసరాన్ని కొందరు క్యాష్ చేసుకుంటున్నారు. కల్తీ నెయ్యి తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో వెలుగు చూసింది. ఏకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్య వహిస్తున్న పిఠాపురం కేంద్రంగా అక్రమ నెయ్యి దందా సాగుతున్నట్లు అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పిఠాపురంలో జంతు కొవ్వుతో నెయ్యి తయారు చేస్తున్నారని ఫిర్యాదుల అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో అధికారులు రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. అయితే తనిఖీల్లో జంతువుల కొవ్వును గుర్తించడం కలకలం రేపుతోంది. బుధవారం (నవంబర్ 5న) అర్ధరాత్రి పిఠాపురం పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ వెనుక.. మాధవనగర్‌లోని ఓ ఇంట్లో జంతు కొవ్వు నిల్వలను హిందూ సంఘాలు గుర్తించాయి. అనంతరం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ ఇంటిని సీజ్ చేశారు. గురువారం సాయంత్రం ఎస్సై మణికుమార్, ఆర్ఐ వెంకటేష్, పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఆ ప్రదేశంలో 12 డబ్బాల కొవ్వు, నెయ్యి ఉన్నట్లు గుర్తించారు. నమూనాలు సేకరించి ఆహార నియంత్రణ విభాగానికి పంపించారు. మిగిలిన జంతు కొవ్వును పారిశుద్ధ్య కార్మికులతో.. భూమిలో పూడ్చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై భవన యజమాని మణికంఠపై కేసు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారుకేంద్రంగా గత కొంత కాలంగా కల్తీ నెయ్యి తయారవుతోందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వా వెంకటేశ్వరరావు ఆరోపించారు. పిఠాపురం నియోజకవర్గంలో కల్తీ నెయ్యి తయారు చేసే స్థావరాలు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల కొవ్వు, కల్తీ నెయ్యి గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా ఈ కల్తీ నెయ్యిని ఆలయాలకు సరఫరా చేస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.కల్తీ నెయ్యిలో అనారోగ్యకరమైన జంతు కొవ్వులు, నూనెలు కలిస్తే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగి గుండె జబ్బులు వచ్చే ప్రమాదముంది. ఇలాంటి నెయ్యి తినడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కల్తీ నెయ్యి వల్ల అలర్జీలు కూడా వచ్చే ప్రమాదముంది.

వీటిలో పోషకాలు ఉండకపోవడానికి తోడు.. శ్వాసకోస సంబంధిత వ్యాధులు తెచ్చి పెడతాయట. చర్మ వ్యాధులు, రోగనిరోధక శక్తి తగ్గడం, ఎముకలపై కూడా ప్రభావం చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# నానికే కాపుకాస్తారా...

విజయవాడ, నవంబర్ 8, మాజీ మంత్రి పేర్ని నానికి క్రేజ్ ఉంది. మచిలీపట్నంలో ఆయనకు కాపు సామాజికవర్గం కూడా అండగా ఉండేది. ఎక్కువ మంది కాపులు ఆయనకు మద్దతిచ్చేవారు. కానీ 2019 ఎన్నికల తర్వాత పేర్ని నాని పై కాపుల్లో వ్యతిరేకత మొదలయింది. పేర్ని నాని ఒంటికాలిపై పవన్ కల్యాణ్ పై లేస్తుండటం, ఆయనపై విమర్శలు చేస్తుండటంతో సొంత సామాజికవర్గం నానికి దూరమయిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. పేర్ని నాని మంచి వాగ్దాటి ఉన్న నేత. నాడు జగన్ కేబినెట్ లో మంత్రిగా ఉండి పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేయడం వల్లనే కాపు సామాజికవర్గం నానికి దూరమయిందన్నది వాస్తవం. అంతకు ముందు ఆయనకు బలంగా నిలిచిన వర్గం కూడా ఆయన వైపు నిల్చోకపోవడానికి జనసేన కారణమని చెప్పాలి.. కొన్ని పరిణామాలు పేర్ని నానికి అనుకూలంగా మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గత పదహారు నెలల నుంచి కొంత మౌనంగా ఉండటంతో పాటు కందుకూరు ఘటనపై మాట్లాడకపోవడంతో పాటు గతంలో మచిలీపట్నంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, నామినేటెడ్ పదవుల్లో తమకు అన్యాయం జరిగిందని భావించడం, మచిలీపట్నంలో ప్రస్తుతం కాంట్రాక్టులు, నామినేటెడ్ పదవులు కొందరికే దక్కుతుండటంతో నానికి అనుకూలంగా క్రమంగా కాపులు కూడా మారుతున్నారన్నది వాస్తవం. ఇది ఎవరు అవునన్నా కాదన్నా నిజం. అక్కడి పరిస్థితుల్లో మార్పులు కనిపిస్తున్నాయి స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఖచ్చితంగా ఫలితాలు నాని వైపు ఉంటాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికతోనూ ఫలితాలు ఉంటాయని అంటున్నారు. మచిలీపట్నం జనసేనలో మాత్రం కూటమి సర్కార్ పై కొంత అసహనం ఏర్పడింది. అందులోనూ టీడీపీపై కొంత వ్యతిరేకతతో ఉన్నారు. పవన్ కల్యాణ్ కూడా పార్టీ కోసం కష్టపడిన తమను పట్టించుకోవడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారు. అయితే దీనిని పేర్ని నాని రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశముంది. మంత్రి కొల్లు రవీంద్ర కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంపై రోడ్డు విస్తరణ పనులు కూడా నాని బయటకు తెచ్చి తన వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి పేర్ని నాని ప్రయత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయన్నది చూడాలి.

# పొలిటికల్ టర్న్ తీసుకున్న డ్రగ్స్ కేసు

విశాఖపట్టణం, నవంబర్ 8, విశాఖలో చోటుచేసుకున్న డ్రగ్స్ కేసు ఇప్పుడు రాజకీయ మలుపు తిరుగుతోంది. ఈ కేసులో వైసీపీ స్టూడెంట్ వింగ్ నాయకుడు కొండారెడ్డి అరెస్టు వివాదాస్పదంగా మారింది. పోలీసులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని చెబుతుండగా, వైసీపీ మాత్రం దీనిని ప్రభుత్వ కుట్రగా పేర్కొంటోంది. పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీసు వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ఆరోపణల ప్రకారం.. కొండారెడ్డిని ఉదయం 7 గంటల సమయంలోనే పోలీసులు అరెస్టు చేశారని, అయితే కేసు నమోదు మాత్రం సాయంత్రం 4.30కి చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్రపై వైసీపీ అనుమానం వ్యక్తం చేస్తోంది. పార్టీ నాయకులు పలు వీడియోలు, టైమ్ స్టాంపులు ఆధారంగా చూపిస్తూ.. అరెస్టు సాయంత్రం జరిగిందని పోలీసులు చెబుతుంటే, ఉదయం 11.30 గంటలకు టీడీపీ అధికారిక సోషల్ మీడియా పేజీలో అరెస్ట్ ఫోటోలు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు. కొండారెడ్డి అరెస్టు అనంతరం ఆయనను సమీపంలోని టాస్క్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్ (మూడే కిలోమీటర్ల దూరంలో)కి తీసుకెళ్లకుండా.. 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో స్థలానికి తీసుకెళ్లారని వైసీపీ ఆరోపిస్తోంది. ఆ టైమ్‌లో కొండారెడ్డి ఎక్కడ ఉన్నారు? ఎవరిని కలిశారు? ఎవరైనా ఒత్తిడి చేశారా? అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. అరెస్టు అనంతరం కొండారెడ్డి మీడియా ముందు కన్నీళ్లతో మాట్లాడుతూ.. నా కొడుకును నిర్దోషిగా లాక్కెళ్లి, ప్రైవేట్ పార్ట్స్‌పై కొట్టి బలవంతంగా నేరాన్ని ఒప్పించారని ఆరోపించారు. డ్రగ్స్ కేసుతో తన కుమారుడికి ఎలాంటి సంబంధం లేదని, అవసరమైతే ఏ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నామని కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. వైసీపీ నేతలు ఈ ఘటనను రాజకీయంగా ప్రేరేపిత అరెస్టుగా పేర్కొంటూ.. హోమ్ మినిస్టర్ కేవలం జగన్‌ని విమర్శించడానికే ఉన్నారు. ప్రజల భద్రత గురించి పట్టించుకోవడం లేదు అని వైసీపీ ప్రతినిధులు వ్యాఖ్యానించారు.. ఇక వైసీపీ మహిళా నాయకులు కూడా హోమ్ మినిస్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఎన్సీఆర్బి రిపోర్టు ప్రకారం, అమ్మాయిల మిస్సింగ్ కేసులు రాష్ట్రంలోనే అత్యధికంగా నమోదయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఆమె ఏ హోమ్ కి మినిస్టర్ అంటూ వైసీపీ విమర్శలు గుప్పించారు. కొండారెడ్డి అరెస్టు వ్యవహారంలో వైసీపీ వీడియోలు బయట పెట్టడంతో డైలమాలో కూటమి ప్రభుత్వం పడిందని విమర్శించారు.

# మంత్రుల వ్యవహారశైలిపై అసంతృప్తి

గుంటూరు, నవంబర్ 8, ఏపీ క్యాబినెట్ మీటింగ్ జరిగే సమయాల్లో మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తరచూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు వారి శాఖపై ఏమాత్రం పట్టు సాధించలేని పరిస్థితి నెలకొందని.. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలోను?ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను గట్టిగా తిప్పికొట్టడంలోను మంత్రుల ఇన్వాల్‌మెంట్ సరిగా ఉండడంలేదనే భావనలో సీఎం ఉన్నారనే గుసగసలు వినిపిస్తున్నాయి. అటు పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా మంత్రులు పాల్గొనలేకపోతున్నారనే చర్చ పార్టీ నేతల్లో ఉందట. సగం మంది మంత్రులు హైదరాబాద్, వైజాగ్, బెంగళూరులకు షటిల్ సర్వీస్ చేస్తున్నారనే విమర్శలున్నాయట. క్యాబినెట్ భేటీలో మంత్రుల తీరుపై చర్చ:. గత ఆరు నెలల కాలంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ రాష్ట్రంలో అక్కడక్కడా పర్యటనలు చేస్తూ.. ప్రభుత్వం పై సంబంధింత శాఖల మంత్రుల పై ఆరోపణలు చేస్తున్నారు. అయినప్పటికీ ఆ శాఖలకు సంబంధించిన మంత్రులు గాని.. మిగిలిన వారు కానీ వైసీపీ నేతల నుంచి, జగన్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో విఫమలవుతున్నారనే చర్చ టీడీపీలో నడుస్తోందట. ఈ విషయమై ప్రతి క్యాబినెట్ భేటీలోను మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు.. ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న వైసీపీ అధ్యక్షుడు:. వైసీపీ అధ్యక్షుడు జగన్ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, వాస్తవాలు ప్రజలకు చెప్పటంలో మంత్రులు వైఫల్యం చెందుతున్నారని చంద్రబాబు అసంతృ వ్యక్తం చేస్తూనే ఉన్నారట. చంద్రబాబు ఎన్నిసార్లు అసంతృప్తి వ్యక్తం చేసినా నేతల తీరులో మాత్రం మార్పు రావడం లేదట. తాజాగా మంత్రుల పై లోకేష్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం పార్టీ నుంచి కానీ, మంత్రుల నుంచి కానీ గట్టి కౌంటర్ ఎందుకు ఇవ్వలేకపోయారని అడిగినట్లు టాక్ వినిపిస్తోంది. గ్రీవెన్స్‌సెల్‌ను పట్టించుకోవడం లేదని లోకేష్ ఆగ్రహం:. ప్రతిపక్షంగా వైసీపీ చేస్తున్న ఆరోపణలను మంత్రులు లైట్ తీసుకుంటున్నారనే ఫీలింగ్‌లో ఉన్న నాయకత్వానికి.. టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ సెల్‌ను కూడా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదనే చర్చ నడుస్తోందట. ప్రజాదర్బార్ విషయంలో నారా లోకేష్ కూడా సీరియస్ అయినట్లు చెప్తున్నారు. ప్రజా దర్బార్‌ను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన యువనేత, అసలు చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ సెల్ నిర్వహించడం లేదని మండిపడ్డారట. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన లోకేష్, ఆ ప్రజా దర్బార్ కు వేల సంఖ్యలో ప్రజలు రావడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారట సుమారు ఐదు గంటల పాటు సమస్యలు విని అసలు ఎందుకు ఈ ఇంతమంది సమస్యలతో పార్టీ కార్యాలయానికి వచ్చారంటే నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారట. ఇకపై నియోజకవర్గాల్లో, మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించాల్సిందనేని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌కు మంత్రులు తప్పకుండా హాజరు కావాలిని ఆదేశాలు జారీ చేశారట. ఆ క్రమంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయిలో మంత్రులు ప్రజా సమస్యలను పట్టించుకోడంలేదా అనే చర్చ మొదలైందట. మరోవైపు వైసీపీ చేస్తున్న విమర్శల్ని దీటుగా ఎదుర్కొన లేకపోవడం మంత్రుల వైఫల్యంగా మారిందనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. 2014 -19 మధ్య కూడా వైసిపి చేసిన ప్రచారాన్ని ధీటుగా సమాధానం చెప్పకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో ఓటమి కారణంగా పార్టీ అధిష్టానం భావిస్తుందనే చర్చ కూడా పార్టీ నేతల్లో ఉందట:. గతంలో జరిగిన తప్పిదాన్ని మరోసారి జరక్కుండా చూసుకోవాలని అధిష్టానం భావిస్తుందట. విశాఖపట్నం సమ్మిట్ అయిపోయిన తర్వాత జిల్లాల వారీగా మంత్రులు ఎమ్మెల్యేలతో లోకేష్ సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారట. ప్రతిపక్ష పార్టీ చేసే ప్రతి విమర్శకి సంబంధిత జిల్లా నుంచి అయితే జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు.. రాష్ట్రస్థాయిలో అయితే ఆ శాఖ మంత్రి, ప్రభుత్వ అధికారులతో వెంటనే రిప్లై ఇప్పించాలని యోచిస్తున్నారట. పార్టీ, ప్రభుత్వం రెండు కలిసి పనిచేసే విధంగా అధిష్టానం కసరత్తు చేస్తుందట. త్వరలోనే ఫాక్ట్ చెక్ పేరుతో టీడీపీ కమిటీ వేయాలని చెప్పి నిర్ణయం తీసుకున్నట్లు నేతలు చెబుతున్నారట. ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు.. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలు.. దానికి కౌంటర్ గా ఏ రకంగా ముందుకు వెళ్లాలి అనేదానిపై కమిటీ వేసే ఆలోచనలో టీడీపీ ఉందట. టీడీపీ అధిష్టానం కార్యచరణ ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి

# కారు బీభత్సంలో ముగ్గురు మృతి

జగ్గంపేట కాకినాడ జిల్లాలో 16 నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడ మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అన్నవరం నుంచి జగ్గంపేట వస్తున్న కారు మార్గమధ్యలోని కిర్లంపూడి మండలం సోమవరం గ్రామం జంక్షన్ వద్ద వచ్చేసరికి కారు యొక్క టైరు బరస్ట్ అవడంతో బైకును రిక్షాను ఢీ కొట్టి అక్కడితో ఆగకుండా బస్ స్టాప్ లోకి దూసుకుపోయింది.. దీంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో నలుగురికి తీవ్రంగా గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం ప్రత్తిపాడు ఆస్పత్రి తరలించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కిర్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# పల్టీ కొట్టి బోల్తా పడ్డ ఇన్నోవా ప్రయాణికులు సురక్షితం

నల్గొండ నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. ప్రమాద ధాటికి ఇంజన్ లో మంటలు చెలరేగి దగ్ధమైంది. ఎనిమిది మంది ప్రయాణికులు ఇన్నోవా నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వాహనం రోడ్డుకు అడ్డం పడడంతో హైదరాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవే పై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది..

# కొలికపూడి తగ్గట్లే...

విజయవాడ,నవంబర్ 8, తెలుగుదేశంపార్టీలో ఇటీవల విభేదాలు వీధిన పడుతున్నాయి. వాటిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది నాయకత్వం. నిన్ననే టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుటకు వచ్చారు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. కొద్ది రోజుల కిందట ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. వేర్వేరుగా హాజరై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

అయితే ఇది జరిగిన తరువాత కూడా ఓ పరిణామం టిడిపి నాయకత్వానికి షాక్ ఇచ్చింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఓ కార్యక్రమంలో ఎంపీ కేసినేని చిన్నిని విస్మరించడం వివాదం కొనసాగుతుందే తప్ప.. ఫుల్ స్టాప్ పడలేదని అర్థం అవుతుంది.విజయవాడ ( ఎంపీగా గెలిచారు కేసినేని చిన్ని. అదే సమయంలో తిరువూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు కొలికపుడి శ్రీనివాసరావు. టిడిపిలో నెలకొన్న పరిణామాలతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు కేసినేని నాని. ఆయనకు ప్రత్యామ్నాయంగా ఆయన సోదరుడు చిన్నిని ప్రోత్సహించింది టిడిపి నాయకత్వం. నాని వైసీపీలో చేరి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగారు. చిన్ని టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. తన పార్లమెంట్ స్థానం పరిధిలోని తిరువూరు టిక్కెట్టు కొలికపూడి శ్రీనివాసరావుకు ఇవ్వాలని సిఫారసు చేశారు. ఇద్దరూ గెలిచారు. కానీ తరచూ తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు వివాదాస్పదంగా మారారు. సొంత పార్టీ శ్రేణులు సైతం ఆయనను వ్యతిరేకిస్తూ హై కమాండ్కు ఫిర్యాదు చేశాయి. ఈ తరుణంలో తిరువూరు సమన్వయ బాధ్యతలను కేసినేని చిన్నికి అప్పగించింది టిడిపి నాయకత్వం. అయితే తనను విస్మరించి మాజీమంత్రి జవహర్ ను తెరపైకి తెచ్చారని చిన్ని పై అనుమానం పెంచుకున్నారు శ్రీనివాసరావు. అప్పటినుంచి వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే కేవలం అక్కడ సమన్వయ బాధ్యతలను అప్పగిస్తే.. మరింత జఠీలం చేశారని ఎంపీ చిన్ని పై టిడిపి నాయకత్వం ఆగ్రహంగా ఉంది.కొద్ది రోజుల కిందట ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ టికెట్ కోసం ఎంపీ చిన్ని తన వద్ద ఐదు కోట్లు డిమాండ్ చేశారని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అది మొదలు రచ్చ ప్రారంభం అయింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆ ఇద్దరూ టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. కొలికపూడికి ఇదే లాస్ట్ ఛాన్స్ అని ప్రచారం నడిచింది. అయితే క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన శ్రీనివాసరావు చంద్రబాబు పట్ల గౌరవ భావాన్ని ప్రకటించారు. ఆయన ఆదేశాల మేరకు నడుచుకుంటానని చెప్పుకొచ్చారు. దీంతో ఈ వివాదం ముగిసిందని అంతా భావించారు. కానీ లోకేష్ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహించారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.

రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు ప్రజా దర్బార్ నిర్వహించకపోవడంపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రజా దర్బార్ నిర్వహించారు. కానీ అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపీ కేశినేని చిన్ని ఫోటో లేదు. దీంతో ఎంపీ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కొలికపూడి సంకేతాలు ఇచ్చినట్లు అయింది.

# యాక్టివ్ పాలిటిక్స్ లో ధర్మాన

శ్రీకాకుళం, నవంబర్ 8, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు యాక్టివ్ అయ్యారు. అయితే ఆయన ఓటమి నుంచి చేరుకోవడానికి ఏడాదికి పైగా పట్టింది. అయితే ఒకే ఒక షరతుతో ఆయన పార్టీలో యాక్టివ్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. సుదీర్ఘకాలం ఉమ్మడి ఏపీలో రాజకీయాలు చేశారు ధర్మాన ప్రసాదరావు. అయితే గత ఎన్నికల్లో ఒక సామాన్య సర్పంచి చేతిలో ఓడిపోయారు. అది మొదలు తీవ్ర నైరాస్యంలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు ఉన్నఫళంగా యాక్టివ్ అయ్యారు. దీంతో రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆది నుంచి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆయన భిన్న వైఖరి అనుసరిస్తూ వచ్చారు. ఒకానొక దశలో పార్టీకి దూరమవుతారని ప్రచారం నడిచింది. కానీ కూటమిలో ఆప్షన్ లేకపోవడంతోనే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారని తెలుస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలోనే ఏకధాటిగా 12 సంవత్సరాలపాటు మంత్రిగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు పైగా రెవెన్యూ లాంటి కీలక శాఖ బాధ్యతలను చూశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో కాంగ్రెస్ మంత్రిగా ఉండేవారు. జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే 2014 లో గత్యంతరం లేని స్థితిలో ఆయన జగన్ చెంతకు వెళ్లారు. అయినా ఓటమి పలకరించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న వేవ్ దృష్ట్యా చాలా యాక్టివ్ గా పని చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో తనకు మంత్రి పదవి ఖాయమని అంచనా వేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. సోదరుడు కృష్ణదాస్కు ఇవ్వడంతో తీవ్ర మనస్థాపంతో మూడేళ్లపాటు గడిపారు. దీంతో విస్తరణలో ధర్మాన ప్రసాదరావు కు ఛాన్స్ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే జగన్ విషయంలో విభిన్న వైఖరితో ఉన్న ధర్మాన మంత్రిగా తన మార్కు చూపించుకోలేకపోయారు. 2024 ఎన్నికల్లో ఓడిపోయేసరికి జగన్ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు రాలేదు కూడా.

ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు. అయితే ఈ యాక్టివ్ వెనుక కుమారుడు రామ్ మనోహర్ నాయుడు భవితవ్యం ఉన్నట్లు తేలుతోంది. 2024 ఎన్నికల్లోనే తన కుమారుడికి టిక్కెట్ ఇవ్వాలని కోరారు ధర్మాన ప్రసాదరావు. అందుకు జగన్ అంగీకరించలేదు. ఎన్నికల్లో ఓడిపోవడంతో శ్రీకాకుళం నియోజకవర్గంలో వైసిపి గెలుపు కష్టం అన్న ఆలోచనకు వచ్చారు. పార్టీ ఆవిర్భవించి మూడుసార్లు ఎన్నికలు జరిగితే ఒకసారి మాత్రమే గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. 2024 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో టిడిపి అభ్యర్థి 52,000 ఓట్ల తేడాతో గెలిచారు. అంటే ఏ స్థాయిలో ఇక్కడ తెలుగుదేశం అనుకూల వాతావరణం ఉందో గ్రహించారు ధర్మాన ప్రసాదరావు. అందుకే టిడిపి తో పాటు కూటమి పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. అది వర్కౌట్ కాకపోవడంతో వైసీపీలో కొనసాగుతున్నట్లు విశ్లేషణలు ఉన్నాయి.అయితే ధర్మాన ప్రసాదరావు విషయంలో పార్టీ హైకమాండ్ అల్టిమేట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగుతారా? లేదా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని గట్టిగానే కోరినట్లు తెలుస్తోంది. అప్పుడే ధర్మాన ప్రసాదరావు ఒక షరతు పెట్టినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు టికెట్ ఇస్తే పార్టీలో యాక్టివ్ అవుతానని ధర్మాన ప్రసాదరావు చెప్పినట్లు తెలుస్తోంది. అధినేత జగన్మోహన్ రెడ్డి అంగీకరించడంతోనే ధర్మాన యాక్టివ్ అయినట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# ఎలన్ మస్క్ కు 88 లక్షల కోట్లు ప్యాకేజీ



న్యూయార్క్, నవంబర్ 8, (న్యూస్ పల్స్) మనదేశంలో అత్యధిక వేతనాలు తీసుకొనే ప్రైవేట్ కంపెనీల అధినేతలలో ముకేశ్ అంబానీ, కావేరి మారన్, రోషిణి నాడార్, ఆనంద్ మహీంద్రా ముందు వరసలో ఉంటారు. వీరి వార్షిక వేతనం కోట్లల్లో ఉంటుంది. ప్రతి ఏడాది వీరి వేతనం పెరుగుతూనే ఉంది. పెరిగిన వేతనం ద్వారా వీరు రికార్డులు సృష్టిస్తూనే ఉన్నారు.. కార్పొరేట్ ప్రపంచంలో సరికొత్త ఘనతలను అందుకుంటునే ఉన్నారు. మన దేశం గురించి కాస్త పక్కన పెడితే.. ప్రపంచంలోనే అత్యధిక వేతనం తీసుకుంటున్న వ్యక్తిగా రికార్డ్ సృష్టించాడు టెస్లా అధినేత మస్క్.టెస్లా.. ఎక్స్, స్పేస్ ఎక్స్ కంపెనీల అధినేతగా.. ప్రపంచ కుబేరుడిగా పేరుపొందాడు మస్క్. ఇంకా తన వ్యాపారాలను మరింత స్థాయికి విస్తరించడానికి ఆయన ప్రణాళికలు రూపొందిస్తున్నారు. టెస్లా కార్ల విక్రయాల ద్వారా సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నారు. అటువంటి మస్క్ శాటిలైట్ ఇంటర్నెట్ వ్యాపారం లోకి కూడా అడుగు పెట్టారు. త్వరలోనే భారతదేశంలో సేవలు అందించబోతున్నారు. దీనికి సంబంధించి అనుమతులు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో మస్క్ మరో రికార్డు సృష్టించారు. కార్పొరేట్ ప్రపంచం కనీ విని ఎరుగని ఘనతను ఆయన అందుకున్నాడు. అమెరికా ఎన్నికల్లో ట్రంప్ తరఫున ప్రచారం చేశాడు మస్క్. ట్రంప్ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర కూడా పోషించాడు. ఆ తర్వాత ఆ స్థానం నుంచి తప్పుకున్నాడు. ట్రంప్ తో తనకు విభేదాలు ఉన్నాయని పేర్కొన్నాడు. ట్రంప్ తో స్నేహం ముగిసిన అధ్యాయమని మస్క్ వెల్లడించాడు.. ఇక ఇప్పుడు మస్క్ కార్పొరేట్ ప్రపంచంలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించాడు. ఆయనకు వన్ ట్రిలియన్ డాలర్ల ప్యాకేజీ ఇవ్వడానికి టెస్లా కంపెనీకి చెందిన 75 శాతం షేర్ హోల్డర్లు ఆమోదం తెలిపారు. వన్ ట్రిలియన్ డాలర్లు అంటే దాదాపు 88 లక్షల కోట్లు. ఫలితంగా కార్పొరేట్ ప్రపంచంలో అత్యధిక వేతనం అందుకుంటున్న ఆయన చరిత్ర సృష్టించాడు. అయితే మస్త్ నెల జీతం గా కాకుండా.. ఆ మొత్తాన్ని వచ్చే పది సంవత్సరాలలో స్టాక్స్ రూపంలో ఆయన పొందుతారు. ప్రస్తుతం 476 బిలియన్ డాలర్ల సంపద తో మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా ఉన్నాడు.

## మళ్లీ బిఆర్ఎస్ వైపు గూడెం బ్రదర్స్.?

సంగారెడ్డి శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ప్రత్యక్షమయ్యారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 2014, 2018, 2023 ఎన్నికల్లో వరుసగా గెలిచిచారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ పరిణామాలు మారాయి. దాంతో అయన అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అయితే మహిపాల్ రెడ్డి ఇప్పటి వరకూ కాంగ్రెస్, బిఆర్ఎస్ సమదూరం పాటించారు. తెరపైకి ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు వచ్చింది. ఇటీవల కొల్లూరులో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ పర్యటన జరిగినప్పుడు అయనకు ఆహ్వానం అందలేదు. సరైన సమాచారం ఇవ్వలేదు అంటూ కాంగ్రెస్ మంత్రుల తీరుపై గూడెం మహిపాల్ రెడ్డి అసంతృప్తిగా వున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్ల వద్ద బిఆర్ఎస్ ఆత్మీయ సమావేశం నిర్వహించింది. సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. మహిపాల్ రెడ్డీ సైతం టిఆర్ఎస్ లోకి వస్తారంట అని ప్రచారం నడుస్తోంది.

# హన్మాపురం ఐకేపీ సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని ఐకెపి సెంటర్ ను సందర్శించారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే జియో ట్యాగ్ ఎంటర్ చేయాలని అధికారులను ఆదేశించారు..

# ఇన్నోవా పల్టీ

## పలువురికి గాయాలు



నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, గుండ్రాంపల్లి వద్ద జాతీయ రహదారి 65 హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో వెళ్తున్న ఇన్నోవా వాహనం.. అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. ప్రమాద ధాటికి.. ఇన్నోవా వెహికిల్ రోడ్డుపైనే ఫల్టీలు కొట్టింది. దీంతో, కార్ ఇంజన్ లో మంటలు చెలరేగి, వాహనం నడిరోడ్డుపైనే దగ్ధమయింది. అయినప్పటికీ.. ఇన్నోవా నుంచి ఎనిమిది మంది సురక్షితంగా 8 మంది ప్రయాణికులు ప్రాణాలతో బైట పడ్డారు. వాహనం రోడ్డుకు అడ్డం పడడంతో హైద్రాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవే పై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఓ లారీ అదే సమయంలో రాగా.. అందులో ప్రయాణిస్తున్న వారు.. ప్రాణాలకు తెగించి.. ఇన్నోవా వెహికిల్ లోని ప్రయాణికులకు కాపాడారు. ఈ క్రమంలో వారికి కాలిన గాయాలు అయ్యాయి. మొదటగా చౌటుప్పల్ ఆసుపత్రికి తరలించగా.. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్నమహాగణపతి

## -అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



మంథని సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్నమహాగణపతి

## -అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



మంథని సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# దౌత్యవేత్త నుండి రాష్ట్రపతిగా ఎదిగిన నారాయణన్

-నేడు భారత మాజీ రాష్ట్రపతి
కె.ఆర్.నారాయణన్ వర్ధంతి
దౌత్యవేత్త నుండి రాష్ట్రపతిగా ఎదిగిన గొప్ప వ్యక్తి
కెఆర్ నారాయణన్..

కొచెరిల్ రామన్ నారాయణన్ భారతదేశ 10వ రాష్ట్రపతి. అతను ఉఝువూర్ లోని ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. పాత్రికేయుడిగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసాడు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించాడు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమించాడు. అతను జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసాడు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి 1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసాడు. అతనిని దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నాడు. కె.ఆర్.నారాయణన్ పెరుమథనం, ఉఝువూర్ గ్రామంలో పేద కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించాడు. అతని తండ్రి సిద్ధ, ఆయుర్వేద వైద్యం చేస్తుండేవాడు. అతని కుటుంబం "పరవాన్" కులానికి చెందినవారు. పేదరికంతో ఉండేది. అతని తండ్రి వైద్యం చేయడం ద్వారా గౌరవాన్ని సంపాదించాడు. నారాయణన్ 1921, ఫిబ్రవరి 4 న జన్మించాడు. అతని మామయ్య అతన్ని పాఠశాలలో చేర్పించేటప్పుడు పుట్టినతేదీ సరిగా తెలియక 1921 అక్టోబరు 27 గా పాఠశాల రికార్డులలో నమోదు చేయించాడు. నారాయణన్ తరువాత ఆ తేదీనే అధికారికంగా ఉంచుకున్నాడు.నారాయణన్ ప్రారంభ విద్యను ఉఝువూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించాడు. తరువాత అవర్ లేడీ అఫ్ లౌర్డెస్ అప్పర్ ప్రైమల్ స్కూల్, ఉళవూర్ (1931?35) లో చదివాడు. తన యింటి నుండి 15 కిలోమీటర్ల దూరంలో గల పాఠశాలకు వరిపొలాల గుండా నడుచుకొని వెళ్ళేవాడు. పాఠశాల విద్యకు ఫీజులు చెల్లించలేక పోయేవాడు. తరచుగా తరగతిగది వెలుపల నిలబడి పాఠాలు నేర్చుకునేవాడు. ట్యూషన్ ఫీజులు అధికంగా ఉండటం వల్ల తరగతి గదిలోనికి అతని హాజరును నిషేధించారు. ఆ కుటుంబం పుస్తకాలు కొనడానికి కూడా ఆర్థిక యిబ్బందులు పడేది. అతని అన్నయ్య కె.ఆర్. నీలకంఠన్ ఆస్మా రోగం వల్ల బాధపడుతూ గృహానికి పరిమితమయ్యాడు. నీలకంఠన్ ఇతర విద్యార్థుల నుండి పుస్తకాలను తీసుకొని, వాటిని నకలు చేసి, వాటిని నారాయణ్‌కి ఇచ్చేవాడు. నారాయణన్ సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో (అంతకు ముందు 1935?36 లో సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో చదివాడు) మెట్రిక్యులేషన్ (1936?37) పూర్తిచేసాడు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయం లోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938?40) పూర్తిచేసాడు. ట్రావెన్స్‌కోర్ రాజ కుటుంబం నుండి ఉపకార వేతనాన్నిపొందాడు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వవిద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వవిద్యాలయం) నుండిపూర్తిచేసాడు. విశ్వవిద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యాడు. అతని కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అతను ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944?45) పనిచేసాడు. ఆ కాలంలో అతను తన స్వంత సంకల్పంతో 1945 ఏప్రిల్ 10న బొంబాయిలో మహాత్మా గాంధీని ఇంటర్వ్యూ చేసాడు .1945లో నారాయణన్ లండన్ వెళ్ళి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ వద్ద హెరోల్డ్ లాస్కీ అధ్వర్యంలో రాజనీతి శాస్త్రాన్ని అభ్యసించాడు. అతను కార్ల్ పాప్పర్, లియోనెల్ రోబిన్స్, ఫ్రెడిరిచ్ హైక్ ఉపన్యాసాలకు హాజరయ్యేవాడు. జె.ఆర్.డి.టాటా అందించిన ఉపకార వేతనంతో రాజనీతి శాస్త్రం ప్రత్యేకాంశంగా బి.ఎస్.సి (ఆర్థిక శాస్త్రం) డిగ్రీ ఆనర్స్ ను పూర్తిచేసాడు. లండన్ లో ఉన్నప్పుడు అతను కె.ఎన్.రాజ్ అనే సహ విద్యార్థితో వి.కె.కృష్ణమీనన్ అధ్వర్యంలోని ఇండియా లీగ్ లో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. కె.ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు అతను లండన్ విలేకరిగా వ్యవహరించాడు. కె.ఎన్.రాజ్, వీరసామి రింగాడూ (తరువాత కాలంలో మలేషియా మొదటి అధ్యక్షుడు) లతో కలసి ఒకే గదిలో ఉండేవాడు. అతనికి మరొక ఆప్త మిత్రుడు పియరీ త్రుదే (తరువాత కాలంలో కెనడా ప్రధానమంత్రి).అతను రంగూన్, బర్మా (మయన్మార్) లో పనిచేస్తున్నప్పుడు, మా టింట్ టింట్ ను కలిసాడు. తరువాత 1951 జూన్ 8 న ఆమెతో వివాహమయింది. మా టింట్ టింట్ "ప్రపంచ యువ మహిళా క్రిస్టియన్ అసోసియేషన్" లో క్రియాశీలక సభ్యురాలు. ఆమె లాస్కీ విద్యార్థిని. ఆమె తన పరిచయానికి ముందు రాజకీయ స్వేచ్ఛ గురించి మాట్లాడటానికి అతనిని సంప్రదించింది. నారాయణన్ ఐ.ఎఫ్.ఎస్, ఆమె విదేశీయురాలు అయినందున వారి వివాహానికి భారతీయ చట్టం ప్రకారం నెహ్రూ నుండి ప్రత్యేక మినహాయింపు అవసరమైంది. మా టింట్ టింట్ భారతీయ నామం "ఉషా" గా మార్చుకొని భారతీయ పౌరసత్వం తీసుకుంది. ఉషా నారాయణన్ మహిళలు, పిల్లలకు సంబంధించిన అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పనిచేసింది. ఆమె ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్ లో మాస్టర్ డిగ్రీని చేసింది. ఆమె బర్మా భాషలోని అనేక కథలను అనువాదం చేసి ప్రచురించింది. థిన్ పీ మైంట్ (బర్మా రచయిత) ద్వారా అనువదించబడిన కథల సంకలనం "స్వీట్ అండ్ సోర్" అనే శీర్షికతో 1998 లో కనిపించింది. విదేశీయ నేపథ్యం గల వారిలో భారతదేశంలో "ప్రథమ మహిళ"గా స్థానం పొందిన వారిలో ఆమె రెండవదానిగా గుర్తింపబడింది. వారికి ఇద్దరు కుమార్తెలు. వారు చిత్రా నారాయణన్ (స్విట్జర్లాండ్, ద హోలీ సీ దేశాలకు భారత అంబాసిడర్), అమృత. ఇందిరా గాంధీ అభ్యర్థన మేరకు అతను రాజకీయాలలోనికి ప్రవేశించాడు. 1984, 1989, 1991 లలో వరుసగా మూడు సార్లు పాలక్కాడ్ (కేరళ) లోని ఒట్టపాళం నియోజకగర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యాడు. అతను రాజీవ్ గాంధీ కేబినెట్ లో రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా ఉన్నాడు. 1985 లో ప్లానింగ్ , 1985-86 మధ్య విదేశీ వ్యవహారాలు, 1986-89 మధ్య సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పదవులను స్వీకరించాడు. పార్లమెంటు సభ్యునిగా అతను అతను భారతదేశంలో పేటెంట్ నియంత్రణలను అణచడానికి అంతర్జాతీయ ఒత్తిడిని అడ్డుకున్నాడు. 1989 నుండి 1991 మధ్య కాలంలో కాంగ్రెస్ పదవిలో లేనందువల్ల ప్రతిపక్షంలో ఉన్నాడు. 1991లో కాంగ్రెస్ మరలా అధికారంలోనికి వచ్చిన తరువాత అతనికి ఏ కేబినెట్ పదవీ దక్కలేదు. అతనికి రాజకీయ విరోధి అయిన అప్పటి కేరళ ముఖ్యమంత్రి కె.కరుణాకరన్, కమ్యూనిస్టు భావజాలం కలిగి యున్నందున నారాయణన్ మంత్రి అయ్యే అవకాశం లేదని తెలిపాడు. అయితే, తాను మూడు ఎన్నికలలో కమ్యూనిస్ట్ అభ్యర్థులను ఓడించినట్లు నారాయణన్ స్పష్టం చేశాడు. 1992 ఆగస్టు 21 న నారాయణన్ భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నారాయణన్ పేరును మొదటి సారిగా జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పూర్వపు భారతదేశ ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రతిపాదించాడు. జనతాదళ్ , పార్లమెంటులోని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా అతనిని అభ్యర్థిగా ప్రకటించాయి. ఇది తరువాత పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు పొందింది. ఇది అతని ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది. కె.ఆర్. నారాయణన్ 1997 జూలై 17 న భారత రాష్ట్రపతిగా ఎన్నుకయ్యాడు. రాష్ట్రపతి ఎన్నికలలో అతనికి 95% ఎలక్టోరల్ కాలేజి ఓట్లు వచ్చినవి. ఈ ఎన్నికలు జూలై 14న జరిగింది. కేంద్రంలో మైనారిటీప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిన ఏకైక అద్యక్షుని ఎన్నిక ఇది. అతనిని టి. ఎన్. శేషన్ ఏకైక ప్రత్యర్థి అభ్యర్థి. శివసేన తప్ప మిగతా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ నారాయణన్‌కు ఈ అధ్యక్ష ఎన్నికలలో మద్దతు నిచ్చాయి. నారాయణన్ కేవలం దళిత అభ్యర్థిగా ఎన్నికయ్యారని శేషన్ ఆరోపించాడు. 1997 జూలై 25న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జె.ఎస్.వర్మ సమక్షంలో పార్లమెంటు సెంట్రల్ హాలులో దేశాధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసాడు. 1998 సార్వత్రిక ఎన్నికలలో నారాయణన్ రాష్ట్రపతి భవన్ సముదాయం లోని ఒక పాఠశాలలో నిర్వహింపబడుతున్న పోలింగు బూత్‌లో సామాన్య ఓటర్లతో కలసి వరుసలో నిలబడి ఓటు వేసి పదవిలో ఉండి ఓటు వేసిన మొదటి రాష్ట్రపతిగా గుర్తింపబడ్డాడు. ఈ ప్రక్రియను తన పూర్వపు రాష్ట్రపతులు వదిలి వేసినప్పటికి అతను ఓటు వేయడానికి పట్టుబట్టాడు. 1999 సార్వత్రిక ఎన్నికలలో కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. అధ్యక్షుడు నారాయణన్ ఒక రాష్ట్రంలో రాజ్యాంగంలోని 356 అధికరణ క్రింద రాష్ట్రపతి పాలనను విధించేందుకు కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసును పునఃపరిశీలించమని రెండు సార్లు కోరాడు; గుజ్రాల్ ప్రభుత్వం (1997 అక్టోబరు 22) ఉత్తర ప్రదేశ్ లోని కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు, వాయ్‌పేయి ప్రభుత్వం (1998 సెప్టెంబరు 25) న బీహార్ లోని రబ్రీదేవి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు అతను ఈ విధంగా పునః పరిశీలను కోరాడు. ఈ రెండు సందర్భాలలో అతను నిర్ణయం తీసుకున్నప్పుడు 1994 లో జరిగిన ఎస్.ఆర్.బొమ్మై, కేంద్ర ప్రభుత్వం పై సుప్రీ కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించాడు. రాష్ట్రపతి సూచనను మంత్రివర్గం గౌరవించింది. ఒక అధ్యక్షుడు ఇటువంటి పునఃపరిశీలనను కోరినప్పుడు, ఈ సంఘటనలు ఫెడరలిజం, రాష్ట్రప్రభుత్వాల అధికారాలను గూర్చి ముఖ్యమైన సంప్రదాయాన్ని నెలకొల్పింది. భారత రాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన తరువాత కె.ఆర్. నారాయణన్ తన భార్య ఉషతో పాటు తన మిగిలిన జీవితాన్ని సెంట్రల్ ఢిల్లీ బంగ్లా (34 పృధ్వీ రోడ్) లో గడిపాడు. ముంబై (21 జనవరి 2004) లో వరల్డ్ సోషల్ ఫోరమ్ "ప్రత్యామ్నాయ ప్రపంచీకరణ ఉద్యమానికి" తన మద్దతును అందించాడు.అతను సిద్ధ, ఆయుర్వేదం కోసం నవజ్యోతిశ్రీ కరుణాకర గురు పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడానికి ఉఝూవూరు నుండి పోథెన్‌కోడ్ లోని సంతిగిరి ఆశ్రమానికి వెళ్ళాడు. కె.ఆర్.నారాయణన్ 2005 నవంబరు 9 న తన 85వ యేట న్యూఢిల్లీ లో మరణించాడు. అతనికి హిందూ ధర్మ శాస్త్రంప్రకారం దహన కార్యక్రమాలను సైనిక లాంఛనాలతో చేసారు. ఇది రాజ్‌ఘాట్ కు సమీపంలోని "కర్మ భూమి" లో జరిగింది. కె.ఆర్.నారాయణన్ ఫౌండేషన్ 2005లో స్థాపించబడినది. ఇది కె.ఆర్.నారాయణణ్ జ్ఞాపకార్థం అతని ఆదర్శాలను ప్రచారం చేయుటకు ప్రారంభించబడింది. దీని లక్ష్యం కేరళ సమాజంలోని దుర్బల వర్గాలైన మహిళలు, పిల్లలు, అంగవైకల్య వ్యక్తులు, వృద్ధులు, ఇతర వెనుకబడిన వర్గాలకు విద్యా శిక్షణను అందిచడం, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, వారిజీవన పరిస్థితులను మెరుగుపరచడాం, వారి కుటుంబాలను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలద్వారా మంచి భవిష్యత్తునందించడం.ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం.



# పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు!!

మూర్ఖులంతా మట్టి కొట్టుకుపోతారు.
హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు.
రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతోంది.
ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి.
రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి

గోదావరిఖని : పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు అని గ్రామదేవతలు అయిన మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ గుళ్లు కూల్చివేసిన నేపథ్యంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంఘటనకు సంబంధించిన కారకులను తీవ్ర స్థాయిలో శపించారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం కూల్చిన ఆలయాలను వారు సందర్శించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామదేవతల గుళ్లను కూల్చిన మూర్ఖులంతా మట్టి కొట్టుకుపోతారు అని అన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు అని తెలిపారు. రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతుందని తీవ్ర ఆరోపణలు చేశారు. సంఘటనకు ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా గ్రామదేవతల గుళ్లను కూల్చడం పిచ్చి తుగ్లక్ పని అని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,జక్కన బాలు,బూడిద హర్ష,బండారి శ్యాం కుమార్,శిలారపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు...

## నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపిన పాస్టర్లు

హైదరాబాద్‌జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వివేక్ వెంకట్ స్వామి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీలు విశ్వనాథ్, సంపత్ కుమార్,దీపక్ జాన్ ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. 11 వ తేదీన జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు పాస్టర్లు సంపూర్ణ మద్దతు తెలిపారు.

## లింగాల పీఎస్ ముందు ఎంపి అవినాష్ ధర్నా

కడప లింగాల పోలీస్ స్టేషన్ ముందు రైతులతో కలిసి కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ధర్నాకు దిగారు. లింగాల పరిధిలో గత వారం రోజులుగా మోటార్ల వైర్లు దొంగలిస్తున్న దుండగులు. రైతులు ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ఎంపి రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. రైతులకు లక్షలాది రూపాయల నష్టం జరుగుతున్నా పట్టించుకోరా? అంటూ పోలీసుల్ని నిలదీసారు.

## విద్యార్థులపై దూసుకెళ్లిన కారు.. ముగ్గురు మృతి

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం దగ్గర హైవేపై కారు బీభత్సం సృష్టించింది. బస్టాప్లో వేచివున్న విద్యార్థులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఫ్రంట్ టైరు పేలడంతో కారు అదుపుతప్పి విద్యార్థులపైకి దూసుకెళ్లింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## విట్ ప్రాంగణంలో మహిళలకు హౌస్ కీపింగ్ లో ఉచిత శిక్షణ



అమరావతి ఏపీ సిఆర్డిఏ ఆధ్వర్యంలో విట్ ఏపీ ఒఖ యూనివర్సిటీ సహకారంతో రాజధాని ప్రాంత మహిళలకు హౌస్ కీపింగ్లో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. అమరావతిలోని విట్ ప్రాంగణంలో శనివారం నుంచి 15 రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మొత్తం 76 మంది మహిళలు శిక్షణకు హాజరయ్యారు.కార్యక్రమంలో తొలి రోజు వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్వీ కోట రెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర ముదిగంటి, సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, సీనియర్ లైవ్లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్ హాజరయ్యారు.
శిక్షణకు హాజరయ్యే మహిళలకు ఉచిత రవాణా సదుపాయం ఉంటుందని వర్సిటీ రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర ముదిగంటి తెలిపారు. ఉచిత శిక్షణ కార్యక్రమాలను రాజధాని ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ ప్రతినిధులు, సిఆర్డిఏ అధికారులు కోరారు.

## దుగ్గిరాల లో వ్యాపారి దారుణ హత్య

మంగళగిరి దుగ్గిరాలలో వ్యాపారి దారుణ హత్య జరిగింది. వీరబాబు అనే వ్యాపారిని దుండగులు హత్య చేసారు. అప్పు ఇవ్వలేదనే వీరబాబును నవీన్, కృష్ణ హత్య చేసారు. నిందితులు నవీన్, కృష్ణ పరారీలో వున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ జన్మదినం యాదాద్రిలో ప్రత్యేక పూజలు

యాదాద్రి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శుభాకాంక్షలు విలువ పోటెత్తుతుంది. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు గోత్రనామాలతో అర్చకులు అర్చన చేసారు.

## ఎన్నిక ప్రచారం దోశలు వేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, నవంబర్ 8: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, మద్యనిషేధ ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్‌లో నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రజలు ఈ ఉపఎన్నికలో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.సుల్తాన్ నగర్ లో ప్రచారం చేస్తున్న మంత్రి జూపల్లి.. ఓ హోటల్‌లో దోసెలు వేసి అక్కడ ఉన్నవారిని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.

## నర్సింగాపూర్ లో రోడ్డెక్కిన రైతులు

కరీంనగర్ వీణవంక మండలం నర్సింగాపూర్ లో రైతులు రోడ్డెక్కారు. స్థానిక హమాలీలు అధిక కూలీ వసూలు చేయడంతో ఆందోళనకు దిగారు. బీహార్ కూలీలతో తూకం వేస్తుండగా స్థానిక హమాలీల జోక్యంతో పోలీసులు అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ధాన్యం బస్తాలతో కరీంనగర్ - జమ్మికుంట రహదారిపై రైతుల ధర్నా, రాస్తారోకోచేసారు. మోంథా తుఫాన్ తో ఇప్పటికే నష్టపోయామని హమాలీలు ధరలు పెంచితే ఎలా చెల్లించాలని ఆవేదన పడుతున్నారు. పోలీసులకు వ్యతిరకంగా నినాదాలు చేసారు.

# కళ్యాణదుర్గంలో మంత్రి నారా లోకేష్ 71వ రోజు ప్రజాదర్బార్

**ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి**

**అన్ని విధాల అండగా ఉంటామని భరోసా**



కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా రెండు రోజు పర్యటనలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద 71వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లిన తన సోదరి షేక్ జుబేదా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సరైన తిండి లేక అనారోగ్యం పాలైన ఆమెను క్షేమంగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన షేక్ షబానా మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం అందించాలని అనంతపురానికి చెందిన మదమంచి ప్రవీణ్ కుమార్ మంత్రి నారా లోకేష్ కలసి కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఉప్పరపల్లిలో తాను ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలుచేశానని, అయితే రామకృష్ణారెడ్డి, కుమారస్వామిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యపూరితంగా తన స్థలాన్ని ఆక్రమించారని పుట్టపర్తి మండలం గువ్వలకుంటపల్లి గ్రామానికి చెందిన ఈ.సురేంద్ర రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలం మౌక్తికాపురంలోని గత 40 ఏళ్లుగా 110 ముస్లీం మైనార్టీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తమ గ్రామానికి చెందిన 4.86 ఎకరాల స్మశాన స్థలాన్ని ముద్దినాయనపల్లికి చెందిన ఈ.అశోక్ ఆక్రమించి తప్పుడు పత్రాలతో ఆన్ లైన్ లో నమోదు చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



రామగుండం : గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి, లీడర్ మహంకాళి స్వామి హాజరై జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 గ్యాస్ కలెక్షన్స్ సన్న బియ్యం 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేస్తూ మరియు రైతు భరోసా లాంటి సంక్షేమాలను దిగ్విజయంగా అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారు అంతేకాకుండా బీసీలకు న్యాయం చేయాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ సాధించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలవడం జరిగింది సంక్షేమ సారథిగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి రేవంత్ రెడ్డి పక్షాన రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దిటి బాలరాజు, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, పెద్దల్లి ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, సింహాచలం, ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు,ఉల్లంగుల రమేష్, చుక్కల శ్రీనివాస్, ధోలికట్ల సతీష్, పంజా శ్రీనివాస్, దాసరి విజయ్, చెరుకు బుచ్చిరెడ్డి, గజాబింకర్ బాబు, శివ, గుడికందుల రవి, శ్రీనివాస్ రెడ్డి శోభ స్వప్న హవీద్ రమేష్ గడ్డం శ్రీనివాస్ దశరథం, భూషణ్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద ప్రజల సేవయే తన వృత్తి వ్యాపారంగా తలచి ,బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలుపరుస్తూ ఈ రాష్ట్ర ప్రజల మనలను పొందుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అనారోగ్యంగా ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఆయనకే దక్కింది పేదలకు ఉచిత సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ,రైతులకు రుణమాఫీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం రైతులకు రైతు భరోసా సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ రాష్ట్ర ప్రజల ఆశీస్సులను తీసుకుంటూ దూసుకుపోతున్న ఆ రేవంతన్నకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను అందిస్తూ ఇంకా పది సంవత్సరాలు ఈ రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య కార్యదర్శి చిలుకల రాయకుమురు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ , యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, మండల ఉపాధ్యక్షులు బండి భగవాన్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,స్థానిక మాజీ ఎంపీటీసీ దొబ్బేట అనిల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నాయకులు గుర్రపు తిరుపతి గౌడ్ రత్నంకూస్ కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ , పట్టెం శంకర్, నాయకులు ఆరెపల్లి మల్లయ్య, రాజమౌళి ,గుర్రపు అశోక్, శనిగరపు మొగిలి ,బుర్ర మల్లేష్ గౌడ్, పుల్ల సమ్మయ్య, ఏ కు కిషన్ ,మొలుగూరి కుమార్ ,క్యాతంమార్కండేయ కంచు శ్రీకాంత్, ముష్కే నాగరాజు,అల్లంరాజు , అందుగుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మామండూరు అడవిలో పవన్ కళ్యాణ్ పర్యటన





తిరుపతి జిల్లా, మామండూరు అటవీ ప్రాంతాన్ని ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అడవిలో నాలుగు కిలోమీటర్లు పైగా ప్రయాణం. రెండు కిలోమీటర్ల మేర కాలినడకన ప్రతి చెట్టునీ పరిశీలించారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు శేషాచలంలో మాత్రమే కనబడే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతం మొత్తం పరిశీలించారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణ ముఖీ నది ఎక్కడి నుంచి ఉద్భవిస్తుంది? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుంటి మడుగు వాగు ఒడ్డున కూర్చుని, పరిసరాలను ఆసక్తిగా తిలకించారు. వాగుకి ఇరు వైపులా ఉన్న చెట్ల వివరాలపై ఆరా తీశారు. ఎర్రచందనం స్మగ్లింగ్, స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర తెలుసుకున్నారు.

# శ్రీ చరణి కి కడపలో నీరాజనం



బద్వేలు కడప జిల్లా రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో ప్రపంచ మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత జట్టుతో కలిసి చారిత్రక విజయం సాధించిన మహిళా క్రీడాకారిణి నల్లపురెడ్డి శ్రీచరణికి నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ు కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి , కడప క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డెప్పగారి శ్రావణ్ రాజ్ రెడ్డి పాల్గొన్నారు.ప్రపంచ మహిళా వరల్డ్ కప్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు తరఫున అద్భుత ప్రదర్శన చేసి దేశానికి గర్వకారణంగా నిలిచిన కడప జిల్లాకు చెందిన నల్లపురెడ్డి శ్రీచరణికి క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ కడప జిల్లా ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు.జిల్లాకు చేరుకున్న శ్రీచరణిని సెవెన్ రోడ్స్ నుండి రాజీవ్ మార్గ్ వరకు భారీ ర్యాలీగా స్వాగతం పలికి అనంతరం స్టేడియంలో జరిగిన సన్మాన సభలో నాయకులు పాల్గొని ఆమె ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీచరణి తల్లిదండ్రులతో కలిసి ఆమెను ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ? మహిళా ప్రతిభను నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి, శ్రీచరణికి రూ.2.5 కోట్లు ప్రోత్సాహకంగా ప్రకటించడం, గ్రూప్-1 స్థాయి ఉద్యోగం, కడపలో 1000 గజాల స్థలం కేటాయించడంలాంటి చారిత్రాత్మక నిర్ణయాలు ప్రభుత్వానికి మహిళలపై ఉన్న నమ్మకం, ప్రోత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఇక భవిష్యత్తులో కడప జిల్లా నుంచి ఇంకా ఎక్కువ మంది ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు ప్రపంచ వేదికపై రాణించేందుకు ప్రభుత్వం, క్రీడా సంఘాలు బలోపేత చర్యలు కొనసాగిస్తాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రికెట్ సంఘ ప్రతినిధులు, క్రీడా సంఘ నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో కీలక నిందితుడు అరెస్ట్



తిరుపతి రాష్ట్రాన్ని కుదిపివేసిన తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో కీలక నిందితుడు అజయ్కుమార్ సుగంధ్ (ఏ16)ను సిట్ అరెస్ట్ చేసింది. ఆయన మోన్ గ్రీజరాయిడ్స్, అసటిక్ యాసిడ్ యాస్టర్ వంటి రసాయనాలను బోలేబాబా కంపెనీకి సరఫరా చేసినట్లు దర్యాప్తులో బయటపడింది.

సిట్ నివేదిక ప్రకారం, లడ్డూల తయారీలో ఉపయోగించిన నెయ్యిలో 90 శాతం పామాయిల్ కలిపినట్లు గుర్తించారు. దీంతో సుగంధ్ను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.

# కానిస్టేబుల్ ఆత్మహత్య



మేడ్చల్ ఉప్పల్ మల్లికార్జుననగర్లో ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఫిల్మ్నగర్ పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న 2009 బ్యాచ్కు చెందిన శ్రీకాంత్., ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గత నెల 23 నుంచి అతడు విధులకు హాజరుకాలేదని ఉన్నతాధికారులు తెలిపారు. ఆర్థిక సమస్యలే ఆత్మహత్యకు కారణమని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కాకినాడలో కారు బీభత్సం

కాకినాడ, నవంబర్ 8, కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద 216 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అన్నవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపునకు వెళ్తున్న పెళ్లి బృందం కారు టైరు ఫంక్చర్ అయ్యింది.అదుపుతప్పిన ఆ కారు హైవే బస్ స్టాప్ వద్ద బస్సు కోసం చూస్తున్న వారిపైకి దూసుకుపోయింది. అంతటితో ఆగకుండా హైవే పక్కన బైకును, మూడు చక్రాల రిక్షాను ఢీకొట్టింది. దీంతో సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు (60) మోర్త కొండయ్య (30), ఏలేశ్వరం గ్రామానికి చెందిన బొప్పాయి కాయలు అమ్ముకునే కాకాడ రాజు (60) మృతి చెందారు. అలాగే బస్సు కోసం వేచి చూస్తున్న కొండ్రపు చైతన్య, చీపురుపల్లి స్రవంతి, బత్తిన భద్రరావు తీవ్రగాయాలు కాగా, మరో నలుగురుకి గాయాలయ్యాయి.ఘటన స్థలానికి ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ చేరుకుని క్షతగాత్రులను ప్రత్తిపాడు ఆసుపత్రికి పంపించారు. మెరుగైన వైద్యం అందించాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు.

# వీధి కుక్కలు కనిపిస్తే తరలించాలని సంచలన ఆదేశం



హైదరాబాద్ దేశంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది వీధి కుక్కల దాడిలో చనిపోతున్న వారి సంఖ్య బాగా పెరుగుతోంది. అదే సమయంలో జంతు ప్రేమికులు మాత్రం వీధి కుక్కల విషయంలో కరుణ చూపాలని అంటున్నారు.ఇలా భిన్నాభిప్రాయాలు నెలకొన్న నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయ స్థానం ఈ విషయం మీద దాఖలైన పిటిషన్లను విచారించి తాజాగా తీర్పు వెలువరించింది.తలగించాల్సిందే:జనాలు ఎక్కువగా ఉండే ఆసుపత్రులు రైల్వే స్టేషన్లు బస్టాండ్లలో వీధి కుక్కలను లేకుండా చూడాలని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. ఒకవేళ అక్కడ కనిపిస్తే కనుక వాటిని షెల్టర్ హోం లకు తరలించాలని ఆదేశించింది. అంతే కాదు పాఠశాలల వద్ద కూడా వీధి కుక్కలు ఉండకుండా చూసుకోవాలని కనిపిస్తే తరలించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.అందరూ అమలు చేయాలి:విద్యా సంస్థలతో పాటు క్రీడా ప్రాంగణాలు ఇతర పబ్లిక్ ప్రదేశాలలో వీధి కుక్కలు కనిపిస్తే వాటిని అక్కడ నుంచి షెల్టర్లకు తరలించాలని కోరింది. అవసరం అయితే విద్యా సంస్థల వద్ద కంచెలు ఏర్పాటు చేసి వీధి కుక్కలు చొరబడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. వీధి కుక్కలను పట్టుకోవడంతో సరిపోదని వాటిని షెల్టర్లకు తరలించడం కూడా బాధ్యతగా భావించాలని సూచించింది.తనిఖీలు తప్పనిసరి:వీధి కుక్కలు పబ్లిక్ ప్లేస్ లలో కానీ ప్రైవేట్ ప్లేస్ లో కానీ తిరగకుండా నిరోధించేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది.ఈ విషయంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని కోరింది.జంతు ప్రేమికుల స్పందన:ఇక ఆ మధ్యన సుప్రీం కోర్టు ఢిల్లీలో ఉన్న వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఇచ్చిన ఆదేశాల మీద జంతు ప్రేమికులు అయితే ఆందోళన నిర్వహించారు. మూగ జీవులను రక్షించాలని కోరారు. చాలా మంది ప్రముఖులు సెలబ్రిటీస్ కూడా ఈ విషయంలో తమదైన స్పందనను వ్యక్తం చేసారు. ఇపుడు సుప్రీంకోర్టు ఇపుడు దేశవ్యాప్తంగా వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని తప్పించి రోడ్ల మీద తిరిగేలా చేయవద్దు అని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిన నేపథ్యంలో జంతు ప్రేమికులు ఎలా రియాక్ట్ అవుతారో చూడాల్సి ఉంది.

# జూబ్లీహిల్స్ ప్రజలు ఈ ఉప ఎన్నికను జూబ్లీహిల్స్ అభివృద్ధి కొరకు ఉపయోగించుకోవాలి మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రజలు ఈ ఉప ఎన్నికను జూబ్లీహిల్స్ అభివృద్ధి కొరకు ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది జూబ్లీహిల్స్ అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది. జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో అభివృద్ధి కి పట్టం కట్టి కాంగ్రెస్ ను గెలిపించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానికుడు, యువకుడు, విద్యావంతుడు నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి. నవంబర్ 11 వ తేదీన జరిగే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ కోసం ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించుకోవడానికి సెలవు దినం ప్రకటించింది. ప్రతి ఓటరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్ననని అన్నారు. .

# క్రికెటర్స్ కు భారీగా బహుమతులు

ముంబై, నవంబర్ 8, (న్యూస్ పల్స్ భారత క్రికెట్ జట్టు మహిళల ప్రపంచ కప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించింది. టీమ్ ఇండియా ప్రపంచ ఛాంపియన్ కావడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) దాదాపు 40 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ అందించింది. అలాగే, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (ఃఅఅఎ) కూడా భారత జట్టు ఆటగాళ్లకు, సిబ్బంది సభ్యులకు 51 కోట్ల రూపాయల బహుమతిని ప్రకటించిందిభారత్ ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులను సత్కరిస్తున్నాయి, వారు భారత ప్రపంచ కప్ జట్టులో సభ్యులుగా ఉన్నారు. టీమ్ ఇండియా క్రీడాకారిణులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కోట్లాది రూపాయల ప్రైజ్ మనీని అందజేస్తున్నారు. శ్రీ చరణి, స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా ఠాకూర్, రాధా యాదవ్ సహా పలువురు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నజరానాను అందించాయి.

శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ చరణికి ప్రపంచ ఛాంపియన్ అయినందుకు 2.5 కోట్ల రూపాయలు అందజేసింది. దీనితో పాటు 1000 చదరపు గజాల స్థలాన్ని కూడా బహుమతిగా ఇచ్చింది. చంద్రబాబు నాయుడు శ్రీ చరణికి రాష్ట్రంలో గ్రూప్-1 అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రభుత్వం 2.25 కోట్ల రూపాయలు అందించింది

మహారాష్ట్ర ప్రభుత్వం భారత జట్టుకు చెందిన ముగ్గురు క్రీడాకారిణులు, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, స్టార్ బ్యాట్స్ ఉమెన్ జెమిమా రోడ్రిగ్స్, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ రాధా యాదవ్‌కు 2.25 కోట్ల రూపాయలను బహుమతిగా అందించింది. టీమ్ ఇండియా కోచ్ అమోల్ మజుందార్ కూడా మహారాష్ట్రకు చెందిన వారే. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం అమోల్ మజుందార్‌కు 22.50 లక్షల రూపాయల చెక్ అందజేసింది.

శ్రీ చరణి నుంచి స్మృతి మంధాన వరకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రైజ్‌మనీ ఇదే! ఏ రాష్ట్రం ఎన్ని కోట్లు ఇచ్చింది?

క్రాంతి గౌడ్‌కు కూడా సత్కారం

భారత మహిళా క్రికెట్ జట్టుకు చెందిన మీడియం పేసర్ క్రాంతి గౌడ్‌ను మధ్యప్రదేశ్ ప్రభుత్వం సత్కరించింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ క్రాంతి గౌడ్‌కు 1 కోటి రూపాయల నజరానాను ప్రకటించారు. సీఎం మోహన్ యాదవ్ క్రాంతి గౌడ్ తల్లిదండ్రులను కూడా సత్కరించారు.

శ్రీ చరణి నుంచి స్మృతి మంధాన వరకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రైజ్‌మనీ ఇదే! ఏ రాష్ట్రం ఎన్ని కోట్లు ఇచ్చింది?

రేణుకా ఠాకూర్‌కు హిమాచల్ ప్రభుత్వం బహుమతి

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు టీమ్ ఇండియాకు చెందిన స్టార్ బౌలర్ రేణుకా ఠాకూర్‌కు మహిళల ప్రపంచ కప్‌లో అద్భుతమైన బౌలింగ్ చేసినందుకు, అలాగే భారత్ ప్రపంచ ఛాంపియన్ కావడంలో భాగమైనందుకు 1 కోటి రూపాయలు అందజేస్తామని ప్రకటించారు. దీనితోపాటు హిమాచల్ ప్రభుత్వం రేణుకాకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. హిమాచల్ ప్రదేశ్‌కు వచ్చిన తర్వాత రేణుకా ఠాకూర్‌ను ఘనంగా సత్కరిస్తామని సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు అన్నారు. టీమ్ ఇండియా ప్రపంచ కప్ 2025 గెలిచిన తర్వాత హిమాచల్ సీఎం రేణుకాతో ఫోన్‌లో మాట్లాడి విజయంపై అభినందనలు తెలిపారు.

## మామపై అల్లుడి నిప్పు

వికారాబాద్, నవంబర్ 8 వికారాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి కోసం ఓ అల్లుడు ఘోరానికి పాల్పడ్డాడు. పిల్లనిచ్చిన మామపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘోరానికి బాధితుడి కూతురు కూడా సహకరించడం గమనార్హం. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జిల్లాలోని యాలాల మండలంలోని బెన్నూరు గ్రామానికి చెందిన కమ్మరి కృష్ణ కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. కష్టపడి రెండెకరాల పొలం సంపాదించుకోవడంతో పాటు బెన్నూరులో ఇల్లుకట్టుకున్నాడు. కుమార్తె అనితను గుల్బర్గా జిల్లాలోని చిత్తాపూర్ కు చెందిన అర్జున్ పవార్ కు ఇచ్చి వివాహం చేశాడు. ఈ క్రమంలో మామ కృష్ణ ఆస్తిపై కన్నేసిన అర్జున్.. కొంతకాలంగా ఆస్తి తనకు రాసివ్వాలని గొడవపడుతున్నాడు.ఇదే విషయమై మరోసారి కృష్ణతో గొడవపడ్డ అర్జున్.. తీవ్ర ఆగ్రహానికి గురై మామపై పెట్రోల్ కుమ్మరించి నిప్పంటించాడు. అక్కడే ఉన్న అనిత ఈ దారుణాన్ని ఆపే ప్రయత్నం చేయలేదు. పైపెచ్చు కన్నతండ్రిని చంపడానికి భర్తకు సహకరించింది. ఒంటికి నిప్పంటుకోవడంతో కృష్ణ కేకలు వేయగా చుట్టుపక్కల వాళ్లు వచ్చి మంటలు ఆర్పారు. చికిత్స కోసం తాండూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. జరిగిన దారుణంపై కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అర్జున్, అనితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మీకు ఇంకా బుద్ధి రాలేదా

హైదరాబాద్, నవంబర్ 8 వైసీపీ అధినేత జగన్, ఆయన సోషల్ మీడియా వర్గాలపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ పెంచి పోషిస్తున్న 'పేటీఎం బ్యాచ్' తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె గట్టిగా హెచ్చరించారు. సొంత తల్లిని, చెల్లిని కూడా వదలకుండా వ్యక్తిత్వ హననానికి పాల్పడిన దుర్మార్గుడు జగన్ అని అనురాధ విమర్శించారు.కల్తీ మద్యంతో రాష్ట్రంలో 30 వేల మంది ప్రాణాలు తీసి, ఎందరో తల్లులకు కడుపుకోత మిగిల్చారని ఆమె మండిపడ్డారు.

# .డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగిద్దాం...

## డ్రగ్స్ వద్దు-- ఆరోగ్యమే ముద్దు....

## డ్రగ్స్ అంతం

## బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప.

.బద్వేలు మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నడుం బిగిద్దామని బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప తెలిపారు శనివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ముద్రించిన పోస్టర్స్ ను శనివారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్




నందు అర్బన్ సీఐ లింగప్ప చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అన్నారు యువతకు అవేర్నెస్ కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వానికి అభినందనలు తెలిపారు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి వంటి వాటికి బానిసవుతున్నారని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు డ్రగ్స్ గంజాయి వాడిన అమ్మిన నేరమని దానికి కఠిన శిక్షలు ఉన్నాయని వారన్నారు కావున యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దామని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కాదు యువతకు చైతన్యపరిచే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు డ్రగ్స్ గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అన్నారు అందరికీ విద్య అందరికీ ఉపాధి లక్ష్యంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ముందుకు సాగడం జరుగుతుందని యువత అందరం కలిసి డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదామని అన్నారు దీనిపై భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా సదస్సులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్, ఉపాధ్యక్షులు ఎస్కే ఖలీల్ భాషా డివైఎఫ్ఐ మహిళా కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో విమానాల ప్రభావం

హైదరాబాద్, నవంబర్ 8 రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు.

అర్ధరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో సాధారణ పరిస్థితి

మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ంఅ) సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ (ఒటూూ)ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు."800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి.

గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా ఒటూూ మూసివేశారు. ఒటూూ అంటే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్. ఇది విమాన కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తుంది, కానీ సాంకేతిక సమస్య కారణంగా ఇది ఆటోమేటిక్‌గా మూసివేశారు. ఈ సమస్య వేల మంది ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగించింది.

# టీడీపీ వల్లే బీసీలకు న్యాయం

అనంతపురం, నవంబర్ 8, టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను ఎప్పటికీ మరువబోమని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇకపై కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజని అన్నారు.తన యువగళం పాదయాత్రలో కురుబ సోదరుల సమస్యలను దగ్గర నుంచి చూశానని, వారి కోరిక మేరకే కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామని లోకేశ్ గుర్తుచేశారు. కురుబల ఆరాధ్య దైవమైన బెర్రప్ప గుడులను టీటీడీ సహకారంతో నిర్మిస్తామని, పూజారులకు గౌరవ వేతనం అందించేందుకు త్వరలోనే జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ కమ్యూనిటీ భవనాలను రాబోయే 12 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారుల కోసం షెడ్ల నిర్మాణం, బీమా సౌకర్యం, దాణా, మేత భూముల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని లోకేశ్ అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌ను మూడుసార్లు, హరికృష్ణను ఒకసారి, బాలకృష్ణను మూడుసార్లు గెలిపించిన ఘనత ఈ జిల్లాదేనని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భైరవానితిప్ప ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, జిల్లాలో హార్టికల్చర్‌కు చేయూతనిచ్చి తలసరి ఆదాయంలో రాష్టంలో మూడో స్థానానికి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జిల్లాలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ లైసెన్సు పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.టీడీపీ హయాంలోనే కురుబ సామాజిక వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యం వచ్చిందని లోకేశ్ అన్నారు. కురుబ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్.రామచంద్ర రెడ్డి, బీకే పార్థసారథి, నేటి మంత్రులు సవిత, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వంటి ఎందరో కురుబ నేతలను టీడీపీ ప్రోత్సహించిందని వివరించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన చూశామని, బీసీలపై దాడులు జరిగాయని విమర్శించారు. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కురుబ సవిత, పయ్యావుల కేశవ్, ఎంపీలు పార్థసారథి, బస్తిపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, కురుబ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ను గెలిపిస్తే.. ఇంటి మనిషిని గెలిపించినట్టు

**ప్రతిపక్షం ను గెలిపిస్తే పాలొన్ని గెలిపించినట్టు**

**ఇంటి మనిషిని గెలిపిస్తే.. బెడ్ రూమ్ లోకి వెళ్ళి కూడా పని చేయించుకోవచ్చు**

**పాలోనికి ఓటు వేస్తే... ఇంటి బయటే ఉండి అడగాల్సి ఉంటది**

**.మూడేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీ నే..**

**నవీన్ యాదవ్ ను గెలిపించి అభివృద్ధి చేసుకోండి**

**నవీన్ యాదవ్ గుర్రం లాగ పరిగెత్తే యువకుడు..సామాజిక స్పృహ ఉన్న నాయకుడు**

**జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో జగ్గారెడ్డి**



. మళ్ళీ ఐదేళ్లు మేమే అధికారంలో ఉంటాం

. జూబ్లిహిల్స్ ఓటర్లు... నవీన్ యాదవ్ యువకుడికి ఓటేయాలని కోరుతున్న

. పట్టువిడవకుండా రాజకీయ పోరాటం చేస్తున్నాడు

. మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది కాంగ్రెస్ కి గెలిపిస్తే మూడేళ్లు జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుంది

జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ ని గెలిపిస్తారని మాకు నమ్మకం ఉంది

. బిజెపి టీఆర్ఎస్ అభ్యర్థుల సమ్మె నవీన్ యాదవ్ వంద రెట్లు బెటర్

. నవీన్ యాదవ్ గెలిస్తే రోజు సీఎం వెంట తిరిగి పనులు చేయిస్తారు

. ప్రతిపక్షానికి అవకాశం ఇస్తే... జూబ్లీహిల్స్ కి ఏం పని చేయలేరూ.

. సీఎం రేవంత్ రెడ్డి మాట గౌరవిస్తే..మరింత ఉత్సాహంతో పనిచేస్తారూ

అధికార పార్టీని గెలిపిస్తే ఇంటివాన్ని గెలిపించినట్టు

ప్రతి పక్ష పార్టీని గెలిపిస్తే పాలొన్ని గెలిపించినట్టు

ఇంటిమనిషి ఉంటే బెడ్ రూమ్ దాకా కూడా వెళ్లి పనిచేసుకోవచ్చు

జూబ్లీహిల్స్ ఓటర్లు ప్రశాంతంగా ఆలోచించి ఓటేయండి

మా మంత్రులంతా జవాబుదారీగా పనిచేస్తారు

కొల్లూరు లో డబుల్ బెడ్ రూమ్ లలో నివసించే వాళ్లకు రేషన్ షాప్ లు లేవు..

కానీ సీఎం రేవంత్ రెడ్డి చెప్పగానే.. రేషన్ షాపులు ఏర్పాటు అయ్యాయి

. ఇవి అభ్యర్థి ఉంది కాబట్టి పని త్వరగే జరిగిపోయింది

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఎన్ని రోజులు సీఎం దగ్గరికి పోలేదు కాబట్టి లేషన్ దుకాణం కూడా తెలుసుకోలేదు

నవీన్ యాదవ్ కు ఓటేయండి అని అడగడానికి వచ్చినప్పుడు అడిగిన వెంటనే దుకాణాలు మంజూరు చేసాం

నవీన్ యాదవ్ ను గెలిపించి అభివృద్ధి చేసుకోండి

ప్రతిపక్ష పార్టీ గురించి ఏం మాట్లాడం

నవీన్ యాదవ్ గుర్రం లాగ పరిగెత్తే యువకుడు

నవీన్ యాదవ్ నాకు చిన్నప్పటి నుండి తెలుసు

మంచోడు.. సామాజిక స్పృహ ఉన్న వాడు

కేటీఆర్... అభ్యర్థి గెలిస్తే ధర్నాలు చేసుకుంటారు

. అధికార పార్టీ %మీారా% గెలిస్తే..అభివృద్ధి జరుగుతుంది

. పార్క్ లో వాకింగ్ చేసే వాళ్ళు.. ఇంట్లో పని చేసుకునే వాళ్ళకు... సినీ కార్మికులకు మాట ఇచ్చాడు

అందరికీ జవాబుదారీగా ఉంటాం

నాలుగు వేల పెన్షన్..మహిళలకు ఇచ్చే 2500 ఇస్తాం ఆర్థిక పరిస్థితి కి అనుగుణంగా ప్రణాళిక చేస్తున్నాం

ఒక్కొక్కటి %జవీ% రేవంత్ చేస్తున్నారు

.ఓపిక పట్టండి అన్ని అమలు అవుతాయి

కేటీఆర్ బక్వాస్ మాటలు నమ్మకండి

కేసీఆర్ వారసత్వం పొందటానికి చూస్తున్నారు

ఆయన అవసరాల కోసం కాదు.. ప్రజలు మీ అవసరాల కోసం చూడండి

జూబ్లీహిల్స్ లో ఎప్పుడైనా..ఎక్కడైనా ఇండ్లు కూలగొట్టిందా.. హైడ్రా

# నేడు (ఈ నెల 9వ తేదీన) చివరి విడత అభ్యర్థుల రిజిష్టర్ల తనిఖీ

**అభ్యర్థులు తప్పకుండా తమ రిజిస్టర్లను తనిఖీ చేసుకోవాలి**

**- ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, నవంబర్ 08, నవంబర్ 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న 58 మంది అభ్యర్థులు తమ రోజువారీ ఖర్చులను నమోదు చేసే రిజిష్టర్ల తనిఖీనీ తుది విడతగా ఈ నెల 9 వ తేదీన ఎన్నికల వ్యయ పరిశీలకుల ఎదుట తనిఖీ చేయించుకోవాలని జూబ్లీహిల్స్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్, వ్యయ మానిటరింగ్ నోడల్ అధికారి వెంకటేశ్వర రెడ్డి, సహాయ వ్యయ పరిశీలకులు జి.రామకృష్ణ తెలిపారు.ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు.

షేక్ పేట తహసీల్దార్ కార్యాలయంలోనీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 వరకూ తనిఖీ ఉంటుందన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమ రిజిస్టర్లను తనిఖీ చేసుకోవాలనీ చేయించుకోవాలని తెలిపారు.

అభ్యర్థి నామినే షన్ వేసినప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు రూ.10 వేలకు మించి వ్యక్తికి గానీ, సంస్థకు గానీ నగదు లావాదేవీలు జరపవద్దని, చెక్కుల రూపంలోనే ఉండాలని సూచించారు.

ఇప్పటికే అక్టోబర్ 28 వ తేదీన మొదటి విడత, నవంబర్ 3 వ తేదీన రెండో విడత అభ్యర్థుల రిజిస్టర్ల తనిఖీని వ్యయ పరిశీలకులు నిర్వహించారు.

# జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ముమ్మరంగా ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు

**జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అన్ని కాలనీలలో**

**"నా ఓటు నా హక్కు..**

**నేను తప్పక ఓటు వేస్తా.."**

**అంటూ నినదిస్తున్న ఓటర్లు**

**స్వీప్ ద్వారా విస్తృత ప్రచారం తో గతం కంటే అధికంగా ఓటింగ్ నమోదు కు అధికారుల కృషి.**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**

హైదరాబాద్, నవంబర్ 08, 2025:జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ గెలుపు కోసం ఓ వైపు ప్రచారంతో హెూరెత్తుతున్న వేళ...

మరోవైపు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటేలా SVEEP (Systematic Voters%µ Education and Electoral Participation) క్రింద ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కాలనీలు, కాలేజీలలో మరింత ఉధృతంగా కొనసాగుతున్నాయి.

కాలనీలలో "నా ఓటు నా హక్కు, నా శక్తి.... నేను తప్పక ఓటు వేస్తా " నినాదాలు మారుమ్రోగుతున్నాయి.

ఉప ఎన్నిక లో తమ ఓటును తప్పకుండా వినియోగించుకుంటాం అంటూ తేల్చిచెబుతున్నారు. జూబ్లీహిల్స్ కాలనీల ప్రజలు . ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తు చేస్తూ యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో పోలింగ్ తేదీతో కూడిన భారీ అవగాహన బెలూన్ ను ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తూ పోలింగ్ తేదీని గుర్తు చేస్తుంది. 2K రన్ , ఫ్లాష్ మాబ్ లు వంటి కార్యక్రమాల ద్వారా ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నమూనా EVM, VVPAT ప్రదర్శనలు, Voter Helpline, cVIGIL యాప్ వినియోగంపై అవగాహన, అలాగే "వైకుంఠపాళి" ఆటతో ఓటు ప్రాముఖ్యతను సృజనాత్మకంగా వివరిస్తున్నారు. నియోజకవర్గ కాలనీలలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను ఓటు వేసేలా చైతన్యం చేస్తున్నారు.

ఓటు సౌలభ్యంగా వేసేలా

వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను వివరిస్తున్నారు. ఈ నెల 11 వ తేదీన

పోలింగ్ ఉండడంతో స్వీప్ కార్యక్రమాలు మరింత ముమ్మరంగా జరిగేలా అధికారులు కృషి చేస్తున్నారు.

ప్రచార కార్యక్రమాలు సరికొత్తగా ఉండడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది.

విస్తృత ప్రచార కార్యక్రమాలతో

ఓటరు టర్నౌట్ ఈ సారి గతం కంటే కూడా అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉందనీ అధికారులు భావిస్తున్నారు.

దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో ద్వారా వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.

"యువత, మొదటిసారి ఓటు వేయబోయేవారిలో ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేస్తున్నాం. ప్రతి ఓటు విలువైనదే . ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి,"

# ఆసుపత్రుల పరిసరాల నుంచి వీధి కుక్కల తొలగింపును ప్రారంభించిన జీహెచ్ఎంసీ

**తొలిరోజు 277 వీధి కుక్కల పట్టివేత**

**స్టెరిలైజేషన్ అనంతరం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలింపు**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, నవంబర్ 8, 2025:సుప్రీం కోర్టు ఇటీవల (నవంబర్ 7, 2025) ఇచ్చిన ఆదేశాల మేరకు పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, రవాణా కేంద్రాలు వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న సూచనలపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్ వి కర్ణన్ సత్వరమే స్పందించారు.ఈ నేపథ్యంలో కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ప్రారంభించింది.డ్రైవ్ మొదటి రోజైన శనివారం మొత్తం 277 వీధి కుక్కలను పట్టుకున్నారు.సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) అనంతరం ఈ కుక్కలను ఆసుపత్రుల ప్రాంగణాల్లో తిరిగి వదలకుండావాటిని జీహెచ్ఎంసీకి చెందిన జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించారు. అక్కడ వాటికి శస్త్రచికిత్స, టీకాలు, సంరక్షణ, మరియు పర్యవేక్షణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.జీహెచ్ఎంసీ తొలుత ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రారంభించి , తరువాత పాఠశాలలు, కళాశాలలు, రవాణా కేంద్రాలు వంటి ఇతర పబ్లిక్ ప్లేస్ లకు వరకు విస్తరించనున్నట్లు స్పష్టం చేసింది.




# వైన్ షాప్ ఓనర్లకు రాజగోపాలరెడ్డి వార్నింగ్

నల్గోండ, నవంబర్ 8 "నా రూటే సపరేటు.. నా లెక్క వేరే.. నా ఇలాఖాలో నేనే రాజు.. నేనే మంత్రి.." అంటున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇప్పటికే పనుల విషయంలో అధికారులకు తనదైన శైలిలో వార్నింగ్ ఇస్తున్న రాజగోపాల్ రెడ్డి.. తాజాగా వ్యాపారులకు షరతులు వర్తిస్తాయని అంటున్నారు. మునుగోడు నియోజక వర్గంలో నూతన వైన్ షాపులను దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులకు నయా రూల్స్ పెట్టారట. నా మాటే శాసనమంటూ.. మద్యం వ్యాపారులకు ఆయన ఫత్వా జారీ చేశారట."మునుగోడు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు చెల్లవు.. నా సొంత పాలసీలే మునుగోడులో అమలవుతాయ"ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంటున్నారట. రాష్ట్రవ్యాప్త మద్యం పాలసీ మునుగోడులో చెల్లదంటూ లిక్కర్ వ్యాపారులకు షరతులు విధిస్తున్నారట. తాను గీసిన లైన్ దాటితే ఒప్పుకునే ప్రసక్తే లేదని మద్యం వ్యాపారులకు ఆయన ఫత్వా జారీ చేశారట. నియోజకవర్గంలో మద్యం షాపులను దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులు రాజగోపాల్ రెడ్డిని కలిసారు.మద్యం వ్యాపారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మూడు కండిషన్లు పెట్టారట. మొదటది వైన్స్ షాపులు ఉదయం 10 గంటలకు తెరవడానికి వీల్లేదు. మధ్యాహ్నం 1గంటకు షాపులు తెరవాలి. రాత్రి 10 గంటలకు క్లోజ్ చేయాలి. రెండవది పర్మిట్ రూమ్‌లు పగటిపూట మూసేయాల్సిందే.. సాయంత్రం 5 గంటలకు ఓపెన్ చేసి వైన్స్ షాపు తోపాటే క్లోజ్ చేయాలి. మూడవది.. బెల్టు షాపులకు లిక్కర్ అమ్మేందుకు వీల్లేదు. తన ఆదేశాల మేరకే మునుగోడులో లిక్కర్ షాపులు నడవాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారట. నియోజకవర్గంలోని 159 గ్రామాల్లో ప్రత్యేకంగా టీమ్ లను ఏర్పాటు చేస్తానని, ఈ టీమ్స్ బెల్టుషాపులపైన నిఘా పెడ్తాయని, లిక్కర్ వ్యాపారులకు ఎమ్మెల్యే చెప్పారట. తన షరతులు, తాను గీసిన లైన్ దాటితే ఒప్పుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారటమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం అమ్మకాలపై ఉద్యమమే చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో బెల్ట్ షాపుల నిర్మూలన ఉద్యమం చేపట్టి గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేశారు. గత 20 నెలల్లో బెల్టుషాపులకు లిక్కర్ వెళ్లకుండా ఎమ్మెల్యే తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మునుగోడును రోల్ మోడల్ గా నిలబెట్టాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారు. రెండేళ్లలో మరిన్ని కఠిన చర్యలు అమలు చేయడం ద్వారా వెనకబడ్డ మునుగోడులో మద్యపాన నిషేధం పక్కాగా అమలు చేయొచ్చనీ రాజగోపాల్ రెడ్డి భావిస్తున్నారట. ఇందుకు అందరూ సహకరించాలని తనదైన శైలిలో లిక్కర్ వ్యాపారులకు వార్నింగ్ ఇచ్చారట. మొత్తానికి మద్యం వ్యాపారులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జారీ చేసిన మద్యం ఫత్వా పై చర్చ జరుగుతోంది.

## కళాత్మక ప్రతిభతో మెరిసిన గైడ్ కెప్టెన్లు.

రాయచోటి, కళాత్మక ప్రతిభతో గైడ్ కెప్టెన్లు మెరిసారని జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి వెల్లడించారు శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో గైడ్ కెప్టెన్లు సాధించిన ప్రతిభా పాటవాలను,బోధనోపకరణాలు, అలంకరణ సామాగ్రి తయారీలో వెల్లివిరిసిన గైడ్ కెప్టెన్ల సృజనాత్మకత వెలుగు చూడడం జరిగిందని వివరించారు.పని అనుభవాన్ని ఆధారంగా చేసుకుని అత్యంత సృజనాత్మకంగా గైడ్ కెప్టెన్లు రూపొందించిన బోధనోపకరణాలు, కళాత్మక వస్తువులు, అలంకరణ సామాగ్రి అబ్బురపరిచేవిగా ఉన్నాయని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటిలోని డైట్ నందు బేసిక్ గైడ్ కెప్టెన్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వారి చేతుల్లో రూపుదిద్దుకున్న వివిధ రకాల బోధనోపకరణాలు, అలంకరణ సామగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గైడ్ కెప్టెన్లు తమ పని అనుభవాన్ని కళాత్మక విద్యతో మిళితం చేసి రూపొందించిన ఈ వస్తువులు స్కౌట్ పాఠ్యాంశాలను బోధించుటలో కొత్తదనాన్ని తీసుకురావడమే కాకుండా, కఠినమైన పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. స్కౌట్ విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, స్వీయఆత్మవిశ్వాసం, బృందభావన పెంపొందించడానికి ఈ విధమైన సృజనాత్మక ఆలోచనలు దోహద పడతాయన్నారు.

# నాకు ప్రాణహాని ఉంది..

# నాగవైష్ణవి సోదరుడు హరీష్

విజయవాడ, నవంబర్ 8 నాగ వైష్ణవి హత్య కేసులో.. ఇప్పుడు హైకోర్టు నిర్దోషిగా ప్రకటించిన పంది వెంకట్రావుతో తమకు ప్రాణహాని ఉందన్న ఆమె సోదరుడి కంప్లయింట్‌తో, ఆ చిన్నారి హత్యోదంతం మళ్లీ తెర పైకి వచ్చింది. ఆనాడు జరిగిన ఘోరాన్ని మరోసారి గుర్తుకు తెచ్చింది. విజయవాడకు చెందిన పలగాని ప్రభాకరరావు తన మేనకోడలిని వివాహం చేసుకున్నారు. పిల్లలు పుట్టి చనిపోతుండటంతో దీనికి మేనరికమే కారణమని తెలుసుకున్నారు. దీంతో నిజామాబాద్‌కు చెందిన నర్మదాదేవిని రెండో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, నాగవైష్ణవి అనే పాప కూడా ఉంది. నాగవైష్ణవి పుట్టాక ప్రభాకరావు వ్యాపారం వృద్ధి చెందింది. ఆ పాపపై ఆయన మమకారం పెంచుకున్నారు. అదే మొదటి భార్య కుటుంబంలో విభేదాలకు కారణమైంది. ప్రభాకరరావు మొదటి భార్య సోదరుడు పంది వెంకటరావు బావపై కక్షపెంచుకున్నాడు. ఆస్తి అంతా రెండో భార్య పిల్లల పేరున రాస్తారని అనుమానించాడు.

2010, జనవరి 30న జరిగిన దారుణం..

నాగవైష్ణవిని హతమారిస్తే గాని తన అక్క కాపురం బాగుపడదని భావించి, హత్యకు కుట్ర పన్నాడు. తన బంధువైన మోర్ల శ్రీనివాసరావుతో రూ.50లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. శ్రీనివాసరావు తన దగ్గర పనిచేసే జగదీష్ సాయం తీసుకున్నాడు. 2010 జనవరి 30న ఇంటి నుంచి సోదరుడు తేజేశ్ గౌడ్‌తో కలిసి నాగవైష్ణవి కారులో బయలుదేరింది. ఇది గమనించిన శ్రీనివాసరావు, జగదీశ్? వారి కారు వెనుక రాళ్లతో దాడి చేశారు. డ్రైవర్ లక్ష్మణరావు కారుదిగి పరిశీలిస్తుండగా అతడిని కత్తులతో పొడిచారు.దీంతో తేజేశ్ కారు నుంచి దూకి పారిపోయాడు. కత్తిపోట్లకు గురైన డ్రైవర్‌ను స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లగా, అతడు అప్పటికే కన్నుమూశాడు. నాగవైష్ణవిని అపహరించిన నిందితులు గుంటూరు జిల్లా తాడేపల్లిలో మరో కారులోకి ఆమెను మార్చారు. చిన్నారి కేకలు వేస్తుండటంతో గొంతు నొక్కారు. దీంతో వైష్ణవి కారులోనే కన్నుమూసింది. ప్లాస్టిక్ డ్రమ్ము కొని మృతదేహాన్ని అందులో వేసిన నిందితులు గుంటూరు శివారు ఆటోనగర్‌లోని శారదా ఇండస్ట్రీస్‌కు తీసుకెళ్లారు. ఆ పాపను విద్యుత్ కొలిమిలో వేసి బూడిద చేశారు.

చిట్టితల్లి హత్యతో తల్లడిల్లిన తండ్రి గుండె..

తన చిట్టితల్లి హత్య విషయం తెలిసిన ప్రభాకరరావు విలవిల్లాడిపోయారు. గుండెపోటుతో మరణించారు. కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే నాగవైష్ణవి తల్లి, బాబాయి కన్నుమూశారు. విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ 2018 జూన్ 14న తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దోషులు హైకోర్టులో వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. తాజాగా జరిగిన తుది విచారణలో ౦-1 మొర్ల శ్రీనివాస్, ౦-2 యంపరాల జగదీష్‌ను దోషులుగా ప్రకటించిన, హైకోర్టు.. ౦-3 పంది వెంకట్రావును నిర్దోషిగా ప్రకటించింది.పంది వెంకట్రావు విడుదలతో తమకు భయంగా ఉందంటున్నారు నాగ వైష్ణవి సోదరుడు శ్రీ హరీష్. దీనిపై విజయవాడ సీపీకి కంప్లయింట్ చేశారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆస్తి గొడవలు ఇంకా కొనసాగుతున్నాయని, వెంకట్రావు నుంచి తమకు ప్రాణహాని ఉందంటున్నాడు శ్రీహరీష్. వెంకట్రావును నిర్దోషిగా ప్రకటించడంపై సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్తామన్నారు హరీష్. తమకు న్యాయం చేయాలంటూ ఏపీ సీఎం చంద్రబాబుకు ఆయన విజ్ఞప్తి చేశారు.పాత పగలు రగలకుండా, కొత్త రక్త చరిత్రలు తిరిగి రాయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు

## ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం.

### ముఖ్యఅతిథిగా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు.

అల్లూరి జిల్లా పాడేరు:నవంబర్8 అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శనివారం ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంఘం అల్లూరి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు టి మహేష్, కార్యదర్శి కె కృష్ణారావు, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేకును తినిపించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నిర్వహించడం అనేది ఎంతో గౌరవ కారణమన్నారు.భవిష్యత్తులో కూడా మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అన్ని దానాల కన్నా రక్తదానం అనేది చాలా గొప్పదని ఎంతోమంది ప్రాణాలను రక్షించిన వాళ్ళం అవుతామని ఆయన అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం జిల్లా ఆస్పత్రిలో రక్తము నిల్వలు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించి రక్తపు నిలువలు పెంచుతూ అనేకమంది గర్భిణీలు రక్తం లేక ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తులను కాపాడుతున్న మీకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ రక్త దాన కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారుగా 20 మంది రక్తదానం శశి సేవాభావం చాటుకున్నారు. అలాగే వివిధ పత్రికలకు చెందిన సీనియర్ నాయకులకు అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, రక్తదానం చేసిన వ్యక్తులకు సాల్వ సత్కరించి మెమొంటు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, అల్లూరి విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, జై భీమ్ సంఘం నాయకులు, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

### అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం

### ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

తిరుపతి, నంబరు 8: ఓలూరు రాయలచెరువుకు గండి పడడం కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ ఛ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలోని కెవిబి పురం మండలం, పాతపాలెం వద్ద వున్న ఓలూరు రాయల చెరువుకు గండి పడడంతో కెవిబిపురం 33/11కెవి సబ్ స్టేషన్ నీట మునిగిందని, తద్వారా కలత్తూరు, ఎస్ఎల్ పురం, పిసికె పురం, రంగయ్య గుంట, రాజులకండ్రిగ, కొటాల మిట్ట తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వరద కారణంగా 223 విద్యుత్ స్తంభాలు, 78 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినడంతో 2,093 (గృహ, వ్యవసాయ, తాగునీటి సరఫరా) సర్వీసులకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో వరద ప్రభావం తగ్గిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను చేపట్టామని తెలిపారు. శుక్రవారం రాత్రి సమయానికి 89 విద్యుత్ స్తంభాలు, 78 ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతు పనులను పూర్తి చేయడం ద్వారా 1,353 సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించామని, మిగిలిన సర్వీసులకు శనివారం సరఫరా పునరుద్ధరణ పనులను పూర్తి చేశామని వివరించారు. సరఫరాను పునరుద్ధరించేందుకు గత మూడు రోజులుగా నిర్విరామంగా కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయవచ్చుని, అదేవిధంగా వాట్సప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో రుద్రహోమం ప్రారంభం



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కపిలేశ్వరస్వామివారి హోమం (రుద్రహోమం) శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా నవంబరు 8 నుండి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు ఈ హోమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం పూజ, రుద్రజపం, హోమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం పూజ, జపం, హోమం, రుద్రత్రిశతి, బిల్వార్చన, నివేదన, విశేషదీపారాధన, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఐ ఫోన్ తయారీకి గేట్ వే గా కుప్పం

## యాపిల్ ఫోన్ ఇక నుంచి మేడ్-ఇన్ కుప్పం

## కుప్పానికి హిందాల్కో పరిశ్రమ తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు

## - ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

విజయవాడ జగన్ రెడ్డి పాలనలో ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు.. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశాడు. రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసి, రాష్ట్రాన్ని నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, కిడ్నాప్లు, అత్యాచారాలు, ఫేక్ పోస్టులు, గంజాయి వ్యాపారంతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఆ సంకల్పంలో భాగంగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గత 16 నెలల నుంచి దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ తోపాటు పలు దేశాలు తిరిగి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారని అన్నారు. ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రప్పించారని చెప్పారు. ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అమెరికా దిగ్గజం యాపిల్ కోసం ఐఫోన్ చాసిస్కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇక నుంచి కుప్పం నుంచే సరఫరా అవుతుందని తెలియజేశారు. హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తోందని దీని ద్వారా 613 ప్రత్యక్ష ఉద్యోగాలతోపాటు లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో వేలాది అనుబంధ ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ను యాపిల్ గ్లోబల్ సప్లై చైన్లోకి లాగే గేట్వే గా కుప్పం మారిందని ఆమె అన్నారు. చంద్రబాబు-లోకేష్ కష్టపడి పరిశ్రమలు తీసుకొస్తుంటే సిగ్గులేకుండా జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపి అభివృద్ధిని అడ్డుకుంటున్నాడు. జగన్కు తన సొంత పరిశ్రమలైనా నకిలీ మద్యం పరిశ్రమ, అక్రమ మైనింగ్ దందా, గంజాయి వ్యాపారం, మహిళలను కిడ్నాప్ చేసి వ్యాపారం చేసే పరిశ్రమలు మూతపడతాయని జగన్ భయంతో ఉన్నారు. జగన్ పీపీఏలు రద్దు చేయడంతో ప్రజల సొమ్ము రూ.10 వేల కోట్లు ఫైన్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా వారి శ్రమ వృథానే అని అన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడేది చంద్రబాబు నాయుడు ఒక్కడే. జగన్ కుట్రలకు ఫుల్ స్టాప్ పెట్టేది చంద్రబాబు నాయుడేనని జగన్ గుర్తుపెట్టుకోవాలి. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమ తీసుకొచ్చిన ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మారందొడ్డిలో ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ట



సి.బెళగల్ మండలం మారం దొడ్డి గ్రామంలో శనివారం శ్రీరామాలయం ప్రాంగణంలో నవగ్రహ, శ్రీ సుబ్రహ్మణ్య, కుమార స్వాముల , నాభి శిలల ప్రతిష్టను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో పండిత బృంద సభ్యులు, వేద పండితులు ఆలయంలో విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం పుణ్య వాచనం, యాగశాల ప్రవేశం, విగ్రహాలకు జలావాసం, అగ్ని శిలా ప్రతిష్టాపన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తులు వేల సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## మామండూరు అటవీ క్షేత్రన్ని సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

### మంగళం పరిధిలోని ఎర్రచందనం గోడౌన్ ను సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



తిరుపతి, నేటి శనివారం తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మరియు ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ ప్రాంతంలోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదించారు. ఉపముఖ్యమంత్రి అక్కడి వాటర్‌ఫాల్స్‌ను, పచ్చని చెట్లను, మరియు అటవీ జీవవైవిధ్యాన్ని పరిశీలించారు. అటవీ శాఖ ఏర్పాటు చేసిన టవర్‌పైకి ఎక్కి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీతో కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఆయన ఈ సందర్శన ద్వారా పచ్చదనం, పర్యావరణ సంరక్షణ ప్రాధాన్యతను తెలియజేశారు.మామండూరు పర్యటన అనంతరం మంగళం పరిధిలోని ఉన్న ఎర్రచందనం గోడౌన్ ను క్షుణ్ణంగా పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## కనకదాస విగ్రహాన్ని అవిష్కరించిన మంత్రి లోకేష్



అనంతపురం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్ లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్కు శ్రీ భక్త కనకదాస సర్కిల్గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో

## దండేపల్లిలో ఉచిత చేప పిల్లలు పంపిణీ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 08 :** మంచిర్యాల లోని దండేపల్లి తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మండలం ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం దండేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో 35-40 ఎమ్ ఎమ్ పరిమాణం గల మొత్తం3,42,000/- (మూడు లక్షల నలభై రెండు వేల)నాణ్యమైన చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది. శనివారం రోజున దండేపల్లి,రెబ్బనపల్లి, కన్నెపల్లి,తాళ్లపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు చెప పిల్లలు అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ జెడ్పిటిసి నాగరాణి త్రిమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,దండేపల్లి సర్పంచ్ చంద్రకళ,తాళ్లపేట సర్పంచ్ కే లింగారావు, వెల్గనూర్ మత్స్యశాఖ నుండి ఫిషరీస్ అసిస్టెంట్ శ్రవణ్ కుమార్,నీల,రాజేష్, అలాగే కన్నెపల్లి పంచాయతీ సెక్రటరీ వి సత్యనారాయణ, రెబ్బనపల్లి సెక్రటరీ ఏ. గంగారం,తాళ్లపేట సెక్రటరీ పీ.సత్తయ్య,వ్యవసాయ విస్తరణాధికారి గొల్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెసు నాయకులకు బుద్ధి చెప్పే సమయం ఇదే







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 నవంబర్ 2025**కాంగ్రెసు తోడులేకుంటే ముస్లింలకు మనుగడ లేదంటూ అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న కాంగ్రెసు నాయకులపై మైనారిటీలలో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది. తమ గౌరవాన్ని తాకేలా మాట్లాడిన ఈ నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు జూబిలీ హిల్స్ ఉప ఎన్నికలలో మూకుమ్మడిగా కార్ గుర్తుకు ఓటు వేసి కాంగ్రెసుకు డిపాజిట్ కూడా దక్కకుండా చేస్తామని మైనారిటీ ప్రజలు స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలను నిలిపేస్తామని, రేషన్ కార్డులను ఇవ్వమని బెదిరింపులకు లోబడే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. “సంక్షేమ పథకాల కోసం ఖర్చు అవుతున్నది ఎవడబ్బ సొమ్మన్నా ?” అని ప్రజలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కార్ గుర్తుకు ఓటుల వర్షం కురిపించి, బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు శపథం చేశారు. శనివారం ప్రచారంలో పాల్గొన్న పార్టీ నాయకులు మరియు బూత్ టీంలు అందె లక్ష్మణ్ రావు, మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్, ముషీరాబాద్ వెంకటేశ్, శ్రీనివాస్, మల్లికార్జున్, రవికుమార్, ఫయాజ్, విగ్నేష్, ప్రేమ్ షా, బి. కిరణ్ కుమార్, మణికొండ యాలాల కిరణ్, ఎం. బాబురావు, వాసవి, పుష్ప, రాధిక, జ్యోతి, ప్రభు సా తదితరులు మాగంటి సునీతా గోపినాథ్ విజయం కోసం ప్రబలంగా ప్రచారం నిర్వహించారు.

# ఖమ్మం లో తొలి సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ప్రారంభం

### తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4డి ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ మెషిన్









**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 08 (ప్రజాబలం)**

ఖమ్మం మరియు పరిసర జిల్లాల్లో క్యాన్సర్ చికిత్స కోసం ప్రత్యేక ఆసుపత్రి లేకపోవడంతో రోగులు ఇప్పటివరకు హైదరాబాద్ లేదా విజయవాడకు వెళ్లి చికిత్స పొందాల్సి రావడాన్ని దృష్టి లో పెట్టుకొని జెమ్ కేర్ సంస్థ జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను ఖమ్మంలో ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4డి ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ మెషిన్ ను జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఖమ్మం లో (ఆరోగ్య హాస్పిటల్ ప్రాంగణంలో) అందుబాటు లోకి తెచ్చామన్నారు ఇది ప్రపంచ స్థాయిలో అత్యాధునిక రేడియేషన్ ట్రీట్ మెంట్ టెక్నాలజీలలో ఒకటిగా నిలుస్తుందని అదేవిధంగా అధునాతన పి ఈ టి సిటీ స్కాన్ కూడా ఏర్పాటు చేశామని దీని ద్వారా ఖచ్చితమైన నిర్ధారణ తో వైద్యులు ఖచ్చితత్వం తో చికిత్సను అందించగలుగుతారని డాక్టర్ శ్రీనివాస కుమార్

ం ా వి ఎ ా ట ి

వివరించారు ఆరోగ్య హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ సుమంత్ బాబు ఏం మాట్లాడుతూ ఖమ్మం లో క్యాన్సర్ సేవలు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ధనార్జనే లక్ష్యంగా కాకుండా సేవ భావంతోనే వైద్యం అందిస్తామని అన్నారు ఆరోగ్యశ్రీ సేవలకు 90 శాతం ప్రాముఖ్యత ఇస్తామని అన్నారు ప్రపంచ స్థాయి వైద్యానికి ఏ మాత్రం తీసిపోకుండా పేద ధనిక తావులేకుండా చికిత్సలు అందించడమే మా లక్ష్యం అన్నారు అనంతరం జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ అండ్ హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ రేడియేషన్ ఆంకాలజి డాక్టర్ సుధాకర్ కె మాట్లాడుతూ క్యాన్సర్ కు అవహగానే ప్రథమ ఆయుధం అని ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయవచ్చని ఆయన అన్నారు. అవగాహన లేమి వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వలన చాలామంది రోగులు మూడో లేదా నాలుగో దశలో మాత్రమే ఆసుపత్రులకు వస్తున్నారు దీనితో వారికి చికిత్స కష్టతరమవుతుందని ఇకపై ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందన్నారు ప్రతి జిల్లాలో తరచూ స్క్రీనింగ్ క్యాంపు లు ఏర్పాటుచేసి ప్రజల్లో మరింత అవగాహనా పెంపొందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు అనంతరం జెమ్ కేర్ సంస్థ కర్నూల్ సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫీజిషన్ అండ్ డాక్టర్ ఎస్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇది ఖమ్మం లో తొలి సమగ్ర క్యాన్సర్ కేంద్రంగా నిలుస్తుందన్నారు. స్టేట్ అఫ్ ది ఆర్ట్ ఫెసిలిటీస్ కటింగ్ ఎడ్జి టెక్నాలజీ అనుభవజ్ఞులైన వైద్య బృందం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాల కు ఏమాత్రం తీసిపోకుండా క్యాన్సర్ సేవలను అందిస్తామని తెలిపారు అతి త్వరలో కర్నూల్ లో సైతం ప్రారంభిచనున్నట్లు తెలిపారు అనంతరం సంస్థ సి ఓ ఓ శ్రీకాంత్ నంబూరి సి యం ఓ దినేష్ డి లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ రోగి-కేంద్రిత దృక్పథంతో పనిచేస్తుందని ఆధునిక సాంకేతికతను ప్రతి ప్రాంతానికి చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని నగరాల్లో ఇలాంటి సమగ్ర క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు

# ప్రజల ఆస్థి ఎల్ఐసి పరిరక్షణ కోసం ఏజెంట్లు సైనికుల్లా పని చేయాలి













**ఖమ్మం ప్రతినిధి నవంబర్08 (ప్రజాబలం)** ఖమ్మం దేశ ప్రజల కష్టార్జితంతో నిర్మించబడిన సంస్థ ఎల్ఐసి అని, ఆ సంస్థ రక్షణ కోసం ఎల్ఐసి ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలని సిఐటియు జాతీయ కోశాధికారి కామ్రేడ్ ఎం సాయిబాబు పిలుపునిచ్చారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఓఐ) సౌత్ సెంట్రల్ జోనల్ 6వ మహాసభలు శనివారం నాడు ఖమ్మం నగరంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రారంభమయ్యాయి ఈ మహాసభను ప్రారంభించిన ముఖ్య అతిధైన సాయిబాబు మాట్లాడుతూ 1956 ముందు దేశంలోని ఉన్న రెండు వందలకు పైగా ప్రైవేట్ కంపెనీలు ప్రజల సొమ్మును దోచుకున్నాయన్నారు ఆ దోపిడీని నివారించి ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను రద్దుచేసి 1956లో ఎల్ఐసి ని ఏర్పాటు చేశారని అన్నారు అప్పటినుండి ప్రజల మెప్పు పొంది 57 లక్షల కోట్ల ఆస్తులతో, 30 కోట్ల మంది పాలసీదారులతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీగా అవతరించిందన్నారు 99.5% క్లెయిమ్ ల చెల్లింపు రికార్డుతో నమ్మకమైన ఇన్సూరెన్స్ కంపెనీగా ప్రజలకు సేవలు అందిస్తుంది అన్నారు. భారతదేశంలో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలను రంగంలోకి తెచ్చి ఎల్ఐసి ని ప్రజలకు దూరం చేసే కుట్ర ప్రారంభించారని అన్నారు మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఎల్ఐసి నే కాకుండా బ్యాంకులు, రైల్వేలు, బొగ్గు, రక్షణ, విద్యుత్తు మొదలైన అనేక రంగాల్లో కూడా ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహించే చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఈ చర్యలను అడ్డుకుని ఎల్ఐసి ని కాపాడేందుకు ఎల్ఐసి ఏజెంట్లు సైనికుల్లా పోరాడాలని, ఈ పోరాటంలో మిగతా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, కార్మికులను కూడా కలుపుకొని ఐక్య పోరాటాలు నిర్మించాలని సాయిబాబు పిలుపునిచ్చారు ఎల్ఐసి అఖిలభారత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సురజిత్ కుమార్ బోస్ కామ్రేడ్ పి.జి.దిలీప్ మాట్లాడుతూ ఎల్ఐసిని ఐపీఓలో లిస్టింగ్ చేసిన తర్వాత ఎల్ఐసి అభివృద్ధిలో మూల స్తంభం గా ఉన్న ఎల్ఐసి ఏజెంట్లకు నష్టం కలిగించే అనేక ప్రతిపాదనను ముందుకు వచ్చాయన్నారు. గత సంవత్సరం ఏడు శాతం కమిషన్ తగ్గించడం ఇందులో భాగమేలు అన్నారు. అది సరిపోదన్నట్లు రాబోయే కాలంలో కమిషన్ తగ్గించడంతోపాటు ఇతర సౌకర్యాలకు కోత పెట్టాలని కేంద్ర ప్రభుత్వం, ఐఆర్డిఏఐ రెండూ కలసి ఎల్ఐసి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. ఈ చర్యలను తమ యూనియన్ వ్యతిరేకిస్తుందని, వీటికి వ్యతిరేకంగా ఎల్ఐసి రక్షణ, ఏజెంట్లు హక్కుల సాధన కోసం భవిష్యత్తులో ఎల్ఐసి ఉద్యోగ సంఘాలు, ఎల్ఐసి లోని ఇతర ఏజెంట్ సంఘాలను కలుపుకుని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటాలలో ఏజెంట్లు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు మహాసభ ప్రారంభ సూచికంగా యూనియన్ జెండాను ఎల్ఐసి ఎఓఐ జోనల్ అధ్యక్షులు ఎల్ మంజునాథ్ ఆవిష్కరించారు. మహాసభను ఉద్దేశించి నగరంలోని ప్రముఖ వైద్యులు, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ అయిన డాక్టర్ సి.బారవి, యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నరసింహారావుఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు జి తిరుపతయ్య, ఖమ్మం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బాలాజీ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాళ్లూరు శ్రీనివాసరావు తన్నీరు కుమార్ ఖమ్మం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు పి ప్రసాద్ టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్కౌట్ ఆవిర్భావ దినోత్సవ సందర్భం

పతికొండ ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల పత్తికొండ నందు స్కౌట్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఫ్లాగ్ డే నిర్వహించారు. మరియు ఈరోజు నుంచే పాఠశాలలో స్కౌట్ యూనిట్ ను ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎన్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ప్రవేశ ఎగ్జామ్ రాసి అందులో ఉత్తీర్ణులైనట్లు వారిని స్కౌట్ ఉద్యమంలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 రాజా రామ్ మోహన్ రావు మాట్లాడుతూ స్కౌట్ అనేది విద్యార్థులను అన్ని విధాల మంచి మార్గంలో తీర్చిదిద్దుతుందని మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తోడ్పడుతుందని ఇందులో ఈ ఎన్నో ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తుందని తెలిపారు. ఎంఈఓ శ్రీ రమేష్. మాట్లాడుతూ ఈ పరిస్థితులలో ప్రతి ఒక్క విద్యార్థి స్కౌట్ లో చేరవాలని చేరి మంచి మార్గాలలో నైతిక విలువలతో జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి స్కౌట్ మాస్టర్ టి పురుషోత్తం పి ఈ టి మాట్లాడుతూ స్కౌట్ అనేది విద్యార్థినికి డిసిప్లిన్ తో కూడిన జీవితం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో రకరకాల ఆక్టివిటీస్ మరియు పిరమిడ్స్ వేసి అందరిని ఆశ్చర్యపరిచారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ పాండురంగారావు , రామాంజనేయులు నాయక్ మరియు ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు

## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రతిభ



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 08 (ప్రజాబలం)** ఖమ్మం పట్టణం వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ్ (కళ ఉత్సవ్) పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తెచ్చిపెట్టారురాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో స్కిట్ (ఎస్ కే ఐ టి) విభాగంలో ఉమ్మడి జిల్లాల విద్యార్థులతో పోటీ పడి నాలుగవ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు వివిధ రంగాల్లో పాలుపంచుకున్నారు సర్వజ్ఞ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అద్భుతమైన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకుందిఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు విద్యార్థులకు విజేతలుగానిలిచినందుకు మెడల్స్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు అందజేశారు అనంతరం మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొనడం గర్వకారణం ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో స్కిట్ విభాగంలో నాలుగో స్థానం సాధించడం చాలా గొప్ప విజయం. ఈ విజయం వెనుక విద్యార్థుల కఠోర సాధన, అంకితభావం దాగి ఉంది. చదువుతో పాటు సృజనాత్మక రంగాల్లో కూడా విద్యార్థులు ఇలాంటి ప్రతిభ కనబరచడం అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు విజేతలకు అభినంధనలు తెలియజేశారు




## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేత




**పజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 8:**సింగరేణి కార్మికుల డిమాండ్లపై ఈరోజు మందమరి ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేసి మెమోరాండం అందించారు. కార్మికుల సొంతింటి పథకం, ఫిరుక్స్లు ఇన్కమ్ టాక్స్ మాఫీ, మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలని ఇన్వాల్టేషన్ అయిన వారి పిల్లలందరికీ త్వరగా ఉద్యోగంలోకి తీసుకోవాలని 150 మస్టర్ల విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ లతో ధర్నా నిర్వహించారు. ఈ సమస్యలన్నీ త్వరలో పరిష్కరించకుంటే గుర్తింపు కార్మిక సంఘంగా సమ్మె నోటీస్ ఇస్తామని తెలిపారు. మెమోరాండం కాపీని జి.ఎం పర్సనల్ మేనేజర్ సల్ల శ్యామ్ సుందర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సెక్రటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, మందమర్రి బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్
బెల్లంపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి గౌడ్, పి. బాణయ్య, టేకుమట్ల తిరుపతి, ఎం. వెంకటేశ్వర్లు, ఎగ్గేటి రాజేశ్వర్ రావు ఫిట్ కార్యదర్శులుగాండ్ల సంపత్,ప్రభాకర్ శర్మ,మినుగు లక్ష్మి, నారాయణ,మర్రి కుమార్,కల్వల శ్రీనివాస్,యాదవ్, రాజేందర్కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 8 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా,:** పుల్కల్ మండలం ఇసోజపేట,గ్రామంలో శుక్రవారం నాడు, డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఇసోజిపేట మాజీ ఎంపీటీసీ, నాయకుని రవికుమార్ ఆధ్వర్యంలో, వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ,గ్రేడ్ ధాన్యానికి రూ2389, బి,గ్రేడ్ ధాన్యానికి, రూ, 2369, చొసన్న పున ధర ఉన్నట్టు తెలిపారు, సన్న వడ్లకు క్వింటాలకు 500, వందల బోనస్ వస్తుందని, తూకం వేసిన వారం రోజుల్లోనే, రైతు ఖాతాలో అకౌంట్లో డబ్బులు పడతాయని, ఆయన అన్నారు, అంతేకాకుండా, సెంటర్ నిర్వాహకులు, ఎవరి స్వార్థం కోసం కాకుండా, తన వంతు పని చేసుకోవాలని, అందుకే అందరి రైతులను కలుపుకొని పోవడమే తమ ముఖ్య ఉద్దేశమని, రైతులను ఇబ్బంది పెడితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ షెల్రా దశరథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాయకుని రవికుమార్, సుకిందర్ రెడ్డి, నారాయణరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివనోళ్ల గణపతి, దూదేకుల షాన్ పాషా, నారాయణ, మంగళ రాజు, నీరుడి కృష్ణ, నాయకుని మధుసూదన్,చర్ల మెగా రెడ్డి, గౌండ్ల కిషన్ గౌడ్, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు......

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 8:**ందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహించిన సల్ల శ్యాంసుందర్ బదిలీ పై భూపాలపల్లికి వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియాలోని గనుల సంక్షేమ అధికారులు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని డి వై పి ఎం లు, సీనియర్ పి ఓ లు, పర్సనల్ ఓ.ఎస్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు. మనం చేసే పనిని బాధ్యతగా చేయాలని సూచించారు. అనంతరం డి వై పి ఎం లు, సీనియర్ పి ఓ లు, గనుల సంక్షేమ అధికారులు, పర్సనల్ ఓ ఎస్ మరియు డిపార్ట్మెంట్ సిబ్బంది మాట్లాడుతూ తాను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ గా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.వై.పి.ఎం ఆసిఫ్, సీనియర్ పి.ఓ సందీప్, కార్తీక్, సత్యనారాయణ, శంకర్, వంశీ, భార్గవ్, జీస, మదర్ సాబ్, సందీప్, సంక్షేమ అధికారి శ్రీమతి రవళి మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ ఓ.ఎస్ రాజలింగు , పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ నాయకత్వం, ధైర్యం, ప్రజల పట్ల ప్రేమ తెలంగాణకు కొత్త ఊపునిచ్చింది.. సత్యం శ్రీరంగం




**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 08:** జనహృదయ నేత భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై కేక్ కట్ చేసిన గుత్తా అమిత్ రెడ్డి చైర్మన్ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్థవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మీరు చూపిస్తున్న మార్గం యువతకు స్ఫూర్తి, ప్రజలకు ఆశ. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 8:**మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, నాయకులు పైడిమల్ల నర్సింగు లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి అనేక కష్టనష్టాలు పడుతూ ఎన్నో పోరాటాలు చేసారన్నారు. దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాలు పడుతున్న ఇబ్బందులను గమనించి దళిత గిరిజన దండోరా సభ భారీ సక్సెస్ కావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలు అమల్లోకి వస్తాయని ఇప్పటికీ 5 పథకాలు అమల్లోకి రావడం జరిగిందన్నారు. ఇంకొక పథకం అతి త్వరలోనే రాబోతుందని అలాగే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు
జమల్ పూరి నర్సోజి బండి శంకర్ గౌడ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి అందుగుల లక్ష్మణ్ వడ్లూరి సునీల్ కుమార్ చిప్పకూర్తి శశిధర్ వెలుతురు శ్రీనివాస్ సుద్దాల రాజకుమార్ మంతెన భూమయ్య నూతి అంజి వజీర్ గట్ల సారంగపాణి పోలు సంపత్ కుందే రామకృష్ణ రమేష్ శ్రీనివాస్ రాజు సతీష్ రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ కు ఎంపికైన చల్ గల్ విద్యార్థులు

జగిత్యాల, ఉమ్మడి జిల్లా స్థాయి లో నిర్వహించనున్న అథ్లెటిక్స్ పోటీలకు చల్ గల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల పి. డి. వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం ఎస్. కే. ఎన్నార్ డిగ్రీ కళాశాలలో అథ్లెటిక్స్ లో తమ పాఠశాల విద్యార్థి కౌశిక్ వంద, 2 వందలు, 4 వందల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించాడని, అలాగే హైజంప్ లో కళ్యాణ్ ద్వితీయ స్థానం సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కౌశిక్, కళ్యాణ్ లను ఆ పాఠశాల హెచ్. ఎమ్ లతాదేవి, ఏ.పి.సి చైర్మన్ నీరటి సుకన్య, కోచ్ లు విశ్వ ప్రసాద్, కృష్ణ ప్రసాద్, అజయ్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

### హిందూ అలయాలను మాత్రమే కూల్చివేసారు

గోదావరి ఖని రోడ్డు విస్తరణ పేరుతో గోదావరిఖనిలో 46 దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేయడాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. . రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. ఇదే అంశంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ కు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది. రోడ్డుకు అడ్డుగా ఉన్నాయని కూల్చామని చెప్పిన అధికారులను.. అదే రోడ్డుకు అడ్డుగా ఉన్న మసీదులు ఎందుకు కూల్చలేదని ప్రశ్నించచాను. ఎవరి మెప్పుకోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చివేశారని నిలదీసానని అన్నారు. ఆటో డ్రైవర్లు తమ ఆటో అడ్డాల దగ్గర ప్రతిరోజు మైసమ్మ ఆలయం వద్ద మొక్కుకుంటారు. భక్తులు నిత్యం దర్శించుకుంటారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయలేదు? హిందువులంటే అంత చులకనాని నిలదీసారు. గోదావరిఖని యంత్రాంగానికి 48 గంటల సమయమిస్తున్నాను. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునర్నిర్మించాలి. లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయాలి. లేనిపక్షంలో నేను గోదావరిఖనికి వచ్చి, దగ్గరుండి మసీదులన్నింటినీ కూల్చివేయిస్తాను. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ అయిన వెంటనే గోదావరిఖని వస్తాను. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా అధికారులందరినీ ప్రజల మందు నిలబెడతాను. జరగబోయే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదే అంశంపై పెద్దపల్లి జిల్లా బిజెపి నేతలతో పాటు రాష్ట్ర నాయకులతో చర్చించి కార్యాచరణ సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

## బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం సందర్శన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ అర్బన్ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అనుపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు నెల రోజులుగా వడ్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉన్నప్పటికీ, నేటికీ వాటిని కొనుగోలు చేయక పోవడంతో వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా ప్రభుత్వం అని పేరు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పైన దృష్టి పెట్టిందని, అకాల వర్షాలకు రైతుల వడ్లు తడిసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. అకాల వర్షాల వల్ల తడిసిన వడ్లను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్న మన తెలిపారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని

యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు డబ్బులు చెల్లించాలని,లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులనేకం చేసి ఆందోళనను తీవ్రతరం చేస్తావని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండె కార్ల లక్ష్మణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంతోష్ యాదవ్, యువర్ మోర్చా అధ్యక్షుడు నాంపల్లి అరవింద్, ఉపాధ్యక్షులు ఏరుగొక్కుల రమేష్, తిప్పవేణి రాజు, కార్యదర్శి సంజీవరెడ్డి, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, నాయకులు చల్ల నరసయ్య, చింతకుంట నరసయ్య, ఎర్రం రమేష్, ఎర్రం లక్ష్మీ నర్సు, పేరంగాని మల్లేశం, మర్రిపెద్ది వికాస్, కంసాని రాము, బొల్లు తిరుపతి, దామోదర్ రెడ్డి, ఉరడి రవి, బొల్లు చిన్న తిరుపతి యాదవ్, పడిగెల మధు మరియు రైతులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర.

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.

### బాలానగర్ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్చార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధాన్యం కుప్పలను పరిశీలించి, దాన్ని ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 48,325 మెట్రి కు టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఆమె వెల్లడించారు.

## తెలుగు సినీ హీరో సుమన్ చేతుల మీదుగా మన్నన్ కు ఘన సన్మానం.

### విద్యార్థులు కరాటేలో రాణించేలా కృషికి అభినందన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కరాటే మాస్టర్ ఎంఏ మన్నన్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే పోటీలు నిర్వహిస్తుండగా, ముఖ్య అతిథిగా తెలుగు సినీ హీరో సుమన్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు కరాటే నేర్పి, వారిని జాతీయస్థాయిలో రాణించేలా మన్నన్ కృషిని గుర్తిస్తూ ఈరోజు తెలుగు హీరో సుమన్ చేతుల మీదుగా ఘనంగా సత్కారం చేశారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ మన్నన్ విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో, ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచాలా చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాస్, ప్రవీణ్, వసంత్ కుమార్, సంపత్ కుమార్, మొండయ్య, రాజిరెడ్డి, నరేందర్, ప్రసన్న, లింగంపల్లి లింగయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### కుప్పంలో ఏడు పరిశ్రమలకు వర్చువల్ శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి కుప్పంలోని ఏడు పరిశ్రమలకు సీఎం చంద్రబాబు వర్చువల్ గా శంకుస్థాపన చేసారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్విఎఫ్ సోయా, మదర్ డైరీ, ఈ రాయిస్ ఈవీ, ఏలీప్ మహిళా పార్కులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేఆరు. ఈ ఏడు సంస్థలు రూ.2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఏడు సంస్థలకు కుప్పంలో 241 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

అంతకుముందు సీఎం ఆయా సంస్థల ప్రతినిధులతో ముఖాముఖి మాట్లాడారు. తాము పరిశ్రమలను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇచ్చినందుకు ఆయా సంస్థల ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కుప్పంలో ఏర్పాటు చేయనున్న తమ పరిశ్రమలకు సంబంధించిన నిర్మాణ ప్రణాళికలను సీఎంకు వివరించారు. ? డెయిరీ, ల్యాప్ టాప్, మొబైల్ ఎక్సెసరీస్, వంట నూనెల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి వంటి పరిశ్రమలు కుప్పంలో ఏర్పాటు కానున్నాయి..

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా సామాజిక స్ఫూర్తి.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ.

### ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో పేద, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో కొత్త మార్గదర్శకత్వం చూపుతున్నారని ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయనకు వేములవాడ రాజన్న ఆశీస్సులతో శారీరక, మానసిక ఆరోగ్యాలు కలగాలని కోరుతూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా సామాజిక సేవలో ముందుంటుందని, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక చేయూత అందించడం, పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ వంటివి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిరంతర కార్యక్రమాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, వోడ్డాల వేణు, రాచకొండ ప్రసాద్, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొని చీరల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ప్రమాదకర స్థితిలో ఉన్న పేద కుటుంబాల పట్ల దయ భావం చూపి సమాజానికి అండగా నిలవడం మానవత్వానికి మించిన సేవ అని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు స్థానిక మహిళ ట్రస్టు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వట్టెంల లో పోలీసుల తనిఖీలలో గుడుంబా పట్టివేత.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ రూరల్ మండలంలో నిషేధిత కుటుంబ అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఇందులో భాగంగా వట్టెంల గ్రామం వద్ద వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం ఆధ్వర్యంలో పోలీసుల నిర్వహించిన వాహన తనిఖీల్లో గుడుంబా పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాహన తనిఖీలలో భాగంగా నమిలి గుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై అనుమానస్పదంగా వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. అతడిని తనిఖీ చేయక అతని వద్ద మూడు లీటర్ల నిషేధిత గుడుంబా లభ్యమైనది. వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం ఆదేశాల మేరకు గుడుంబా తో పాటు నిందితుడు ఉపయోగిస్తున్న మోటార్ సైకిల్ను కూడా స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా అక్రమ రవాణాకు పాల్పడిన పల్లెపు మల్లేశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

### ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ స్పోర్ట్స్ మీట్








**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 08 (ప్రజాబలం)** ఖమ్మం నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఎంతో ఉత్సాహభరితంగా మరియు క్రీడాస్ఫూర్తితో నిర్వహించబడింది ఈ క్రీడా వేడుకకు వేదికగా ఎస్ఆర్ అండ్ బిజీ ఎన్ఆర్ గ్రౌండ్స్ లో జరిగాయి ఈ క్రీడా పోటీలలో పాల్వంచ సత్తుపల్లి ఖమ్మం ఓఎన్ సి ఎస్ మరియు ఖమ్మం ఇఎన్ సిఎస్ బ్రాంచుల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమానికి ఏజీఎం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ముందుండాలి క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం జట్టు భావన నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అని అన్నారు అలాగే హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు ప్రిన్సిపాళ్లు రేఖ రామమూర్తి నరసింహారావు అమల విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాముఖ్యతను వివరించారు క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపారు ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో పిఇటి లు చందు , వీరు గోపి రాజు వినయ్ కీలకపాత్ర పోషించారు జోన్ల మధ్య ఉత్సాహపూర్వక పోటీలు జరిగి విద్యార్థుల క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది విజేతలకు పతకాలు ప్రశంసాపత్రాలు ప్రత్యేక బహుమతులు అందజేయబడ్డాయి ఈ క్రీడా వేడుక విద్యార్థుల్లో క్రీడాప్రేమను పెంపొందించి ఆరోగ్యమే మహాభాగ్యం క్రీడలే జీవితానికి శక్తి అనే సందేశాన్ని అందించింది అని తెలియజేశారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com